

నిర్భయంగా వాస్తవ నిజతత్వం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



శనివారం 19-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 97 రూ॥ 6.00











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# జన సునామి!

## జనం..జనం..జగన్ ప్రభంజనం

- ఏడాదిలోనే కూటమికి ముచ్చెమటలు
- రెచ్చగొట్టి మరీ జగన్‌ను బైటకు రప్పించిన కూటమి
- పరదాల చాటు బతుకని నిందించిన కూటమి
- జగన్ బైటకు వస్తే భరిం కపోతున్న తెలుగు దేశం
- పరామర్శలకే ఇంత జనం వస్తే పోరాటాలకు ఎంత మంది వస్తారో!
- సభలు పెడితే ఎలా వుంటుందో!
- ఊహలకందని కలలు పట్టపగలు చూపిస్తున్న జగన్
- కూటమికి నిద్ర లేని రాత్రులే అంటున్న జగన్
- అదేం జనం..ఎందుకంత ప్రజాభిమానం
- జగనంటే ఎందుకంత మమకారం
- జగన్‌ను చూడడానికి ఎగబడుతున్న జనం
- ఎటు చూసినా ఇసుకేస్తే రాలనంత జనం
- కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్న యంత్రాంగం
- జగన్ బయటకొస్తున్నాడంటే చాలు..ఊర్లన్నీ జనసంద్రం
- చెక్ పోస్ట్‌లు ఎన్ని పెట్టినా తోసుకొస్తున్న జనం
- కాలి నడకన కదులుతున్న జనం
- పొలాలు, తోటలను దాటు కుంటూ వస్తున్న అభిమానం
- జనాగ్రహానికి, జగన్ అభిమానం తోడైంది
- జగన్‌కు జనం బ్రహ్మ రథం పడుతోంది







**హైదరాబాద్,నేటిధాత్రి:** ఏం జనం..ఏం జనం..ఉప్పెనలా వస్తున్నారు. వెల్లువను తలపిస్తున్నారు. ఉరలెక్కుతుంటూ వస్తున్నారు. నిర్భంధాలను చేధించుకుంటూ వస్తున్నారు. తమ అభిమాన నాయకుడు జగన్ చూసేందుకు లక్షల మంది ఎగబడుతున్నారు. ఇలా గతంలో ఏ నాయకుడి కోసం జనం వచ్చింది లేదు. ఎంతటి విపత్కరమైన పరిస్థితులనైనా ఎదుర్కొంటామని ముందుకు రాలేదు. ఇదేం అభిమానం. ఒక నాయకుడి మీద ప్రజలు ఇంతగా మమకారం పెంచుకునే రోజులు ఇంకా వున్నాయా? నిజంగానే అది జనమేనా...పూల వనమా? అన్నట్లు జెండాలు పట్టకొని జనం వస్తుంటే పూల వనాలు నడుచుకుంటూ వస్తున్నట్లున్నాయి. శవమెత్తిని జన తాండవం కనిపిస్తోంది. జనమంతా ఒక్కసారిగా రోడ్ల మీదకు వచ్చి తండోప తండాలుగా కదులుతుంటే జన జాతరను తలపిస్తోంది. జగన్‌ను దీవించేందుకు ప్రతి ఇంటి నుంచి ఒకరు వచ్చినట్లు కనిపిస్తోంది. ఇదేం.జనం..ఇదేం అభిమానం.. అదేం మమకారం..ఇంతలా జగన్ కోసం జనం ఎందుకు పరిపతిస్తున్నారు. జగన్‌ను చూసి ఎందుకు మురిసిపెతున్నారు. ఒక్కసారి జగన్‌ను చూస్తే చాలని ఎందుకనుకుంటున్నారు. జగన్ కొత్తగా వచ్చిన నాయకుడు కాదు. ఈ సారే జనం ముందుకు రావడం లేదు. 2010 నుంచి జనంలోనే వుంటున్నాడు. దివంగత వైఎస్ మరణించిన తర్వాత ఆయన ఇంటిలో వున్నది తక్కువ. జనంలో వున్నదే ఎక్కువ. ఓదార్పు యాత్రపేరుతో

ఊరూరు జగన్ తిరిగాడు. తర్వాత జరిగిన ఎన్నికల సమయాల్లోనూ వస్తున్నాడు. 2017లో పాదయాత్ర చేపట్టారు. ఊరూ వాడ, రాష్ట్ర మంతా తిరిగారు. జనం ముందుకు వచ్చి, ప్రజలకు భరోసా కల్పించారు. 2019 ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచారు. కాని 2024 ఎన్నికల్లో ఊహించని విధంగా పరాజయం పాలయ్యారు. ఎన్నికల ముందు జరిగిన ఎన్నికల సభలకు జనం లక్షలాదిగా హాజరయ్యారు. జగన్ ఎన్నికల సభలన్నీ విజయవంతమయ్యాయి. కాని జగన్ ఓడిపోయారు. ఏపిలో ప్రభుత్వం మారి సరిగ్గా ఏడాది పూర్తవుతోంది. ఇప్పుడు జగన్ ప్రజల కోసం అడుగు పెడుతున్నారు. అంతే జనం తండోపతండాలుగా ఆయన కోసం వస్తున్నారు. ఆయనతో కలిసి సాగుతున్నారు. జగన్ చూడాలిన ఉవ్విల్లూరుతున్నారు. అది ఎలా వుందంటే జనం, జనం ప్రభంజనం అన్నట్లు వుంది. జగనంటే జనానికి ఎందికింత అభిమానం అనే ప్రశ్న అందరిలో ఉత్పన్నమయ్యేలా వుంది. జగన్‌ను


పూర్తి వార్త 12వ పేజీలో


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



శనివారం 19-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 97 రూ॥ 6.00


## హైదరాబాద్‌లో భారీ వర్షం

మూడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు



హైదరాబాద్,నేటిధాత్రి:
నగరంలో భారీ వర్షం కురుస్తోంది. ఇలాంటి వేళ నగరవాసులకు హైడ్రా హెచ్చరికలు జారీచేసింది. అత్యవసరమైతే తప్ప

9 లో


## విద్యార్థులకు, తల్లిదండ్రులకు కీలక అలర్ట్

తెలంగాణలో స్కూళ్లకు వరుసగా మూడు రోజులు సెలవులు..!!



హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలోని విద్యార్థులకు, తల్లిదండ్రులు కీలక అలర్ట్.. రాష్ట్రంలో పాఠశాలలకు వరుసగా మూడు రోజులు సెలవులు

8 లో



## పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో

10 లో



- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే మోసం చేసిండు
- కేసీఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు

## ఉమ్మడి ఏపీకన్నా.. కేసీఆర్ హయంలోనే దోపిడీ

- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కేసీఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్

కొల్లాపూర్, నేటిధాత్రి:
తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా



కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను

8 లో

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ



- గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో...
- గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం
- ఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సూచనలు

అమరావతి , నేటిధాత్రి:
గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు

9 లో

## పరిష్కరించాలని చూస్తే.. తప్పుపడతారా



- బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు
- 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో బీఆర్ఎస్, కాంగ్రెస్
- 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా?
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారు
- జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి: బండి సంజయ్

జనగామ, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం

9 లో

## వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ సమస్యకు పరిష్కారం..త్వరలోనే



- కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు.
- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేడు పనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు– చేసిన

8 లో

## ఈడి దూకుడు



- ఛత్తీస్‌ఘడ్ మద్యం కుంభకోణం కేసు
- మాజీ సీఎం బఘేల్ నివాసలో ఈడి సోదాలు
- సీఎం తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్

రాయ్‌పుర్, నేటిధాత్రి:
ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఈడి దూకుడు పెంచింది. ఈ క్రమంలో మాజీ

10 లో

## వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

- పెండిగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన
- ఇరు రాష్ట్రాల సీఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే
- తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావా




లనే రాజకీయం చేస్తున్నారని

9 లో



## ఒక్క కేసులోనూ ఆధారం చూపడంలేదు

లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్



ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు పువ్వాడ, సత్యవతిలతో కలిసి దివంగత మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబ సభ్యులకు పరామర్శ

- నేను లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..? సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్
- గుంపు మేస్త్రీ నోట్లో నుంచి కంపు తప్ప ఏమీ రాదు.. రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు
- ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తోందని బాధపడుతున్న ప్రజలు: కేటీఆర్
- రేవంత్ రెడ్డి కిట్టీ పార్టీ ఆంటీ లాగా వ్యవహరిస్తుండు..
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ మరోమారు విమర్శల

ఖమ్మం ,నేటిధాత్రి:
ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నీకేం నొచ్చిందని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నేను అర్ధరాత్రి పోయి లోకేశ్‌ను కలిసానట. మేం ఏం జేసిన బాజాప్తా చేస్తాం. బేజాప్తా చేయాల్సిన కర్మ మాకు లేదు. అయి నా నాకు

9 లో

## బీసీ సీఎంను చేసే దమ్ముందా



- అలా చేస్తే..నేనూ రాజీనామా చేస్తా
- సీఎం రేవంత్‌కు బీజేపీ అధ్యక్షుడు రామ్ సవాల్

మెదక్, నేటిధాత్రి:
బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు.

8 లో



## ఎందుకు నిర్లక్ష్యం

రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- తెలంగాణ వచ్చిందే నీళ్ల కోసం, అలాంటిది అదె నీళ్ల కోసం రైతులు అరిగోసలు పడుతున్నారు
- కేసీఆర్ పాలనలో రైతుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపితే ఈ కాంగ్రెస్ పాలన వారి కుటుంబాల్లో కడుపు మంట నింపుతుంది
- పాలకుర్తి రైతుల కోసం సాగు నీటి కాలువల వెంబడి పాదయాత్ర చేసిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

జనగామ , నేటిధాత్రి:
దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత

9 లో



నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



శనివారం 19-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 97 రూ॥ 6.00

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం




## తెలంగాణ అక్షర సైనికులకు
# ఆహ్వానం

**"నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక " 20 వసంతాలు పూర్తిచేసుకొని**
**"21 వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భాన"**

## "నేటిధాత్రి" నియోజకవర్గ ఇన్‌చార్జీలకు ఆహ్వానం పలుకుతోంది

### నియోజకవర్గాల వివరాలు :

1. సిర్పూర్
2. చెన్నూర్
3. బెల్లంపల్లి
4. మంచిర్యాల
5. ఆసిఫాబాద్
6. ఖానాపూర్
7. అదిలాబాద్
8. బోత్
9. నిర్మల్
10. ముధోల్
11. ఆర్మూర్
12. బోధన్
13. జుక్కల్
14. బాన్సువాడ
15. ఎల్లారెడ్డి
16. కామారెడ్డి
17. నిజామాబాద్ (అర్బన్)
18. నిజామాబాద్ (రూరల్)
19. బాల్కొండ
20. కోరుట్ల
21. జగిత్యాల్
22. ధర్మపురి
23. రామగుండం
24. మంతిని
25. పెద్దపల్లి
26. కరీంనగర్
27. చొప్పదండి
28. వేములవాడ
29. సిరిసిల్ల
30. మానకొండూర్
31. హుజురాబాద్
32. హుస్నాబాద్
33. సిద్దిపేట
34. మెదక్
35. నారాయణఖేడ్
36. ఆందోల్
37. నర్సాపూర్
38. జహీరాబాద్
39. సంగారెడ్డి
40. పఠాన్ చెరువు
41. దుబ్బాక
42. గజ్వేల్
43. మేడ్చల్
44. మల్కాజ్గిరి
45. కుత్బుల్లాపూర్
46. కూకట్పల్లి
47. ఉప్పల్
48. ఇబ్రహీంపట్నం
49. ఎల్బీనగర్
50. మహేశ్వరం
51. రాజేంద్రనగర్
52. శేర్లింగంపల్లి
53. చేవెళ్ల
54. పరిగి
55. వికారాబాద్
56. తాండూర్
57. ముషీరాబాద్
58. మలక్పేట్
59. అంబర్పేట్
60. ఖైరతాబాద్
61. జూబ్లీహిల్స్
62. సనత్ నగర్
63. నాంపల్లి
64. కార్వాన్
65. గోషామహల్
66. చార్మినార్
67. చంద్రాయన్ గుట్ట
68. యాకుత్పురా
69. బహదూర్పుర
70. సికింద్రాబాద్
71. కంటోన్మెంట్
72. కొడంగల్
73. నారాయణపేట
74. మహబూబ్నగర్
75. జడ్చర్ల
76. దేవరకద్ర
77. మక్తల్
78. వనపర్తి
79. గద్వాల్
80. ఆలంపూర్
81. నాగర్ కర్నూల్
82. అచ్చంపేట
83. కల్వకుర్తి
84. షాద్నగర్
85. కొల్లాపూర్
86. దేవరకొండ
87. నాగార్జునసాగర్
88. మిర్యాలగూడ
89. హుజూర్నగర్
90. కోదాడ
91. సూర్యాపేట
92. నల్గొండ
93. మునుగోడు
94. భువనగిరి
95. నకిరేకల్
96. తుంగతుర్తి
97. ఆలేరు
98. జనగాం
99. స్టేషన్ ఘన్పూర్
100. పాలకుర్తి
101. డోర్నకల్
102. మహబూబాబాద్
103. నర్సంపేట్
104. పరకాల
105. వరంగల్ (వెస్ట్)
106. వరంగల్ (ఈస్ట్)
107. వర్ధన్నపేట
108. భూపాలపల్లి
109. ములుగు
110. పినపాక
111. ఇల్లందు
112. ఖమ్మం
113. పాలేరు
114. మధిర
115. వైరా
116. సత్తుపల్లి
117. కొత్తగూడెం
118. అశ్వరావుపేట
119. భద్రాచలం

## సంప్రదించాల్సిన చిరునామా :

"నేటిధాత్రి కార్యాలయము రోడ్ నెంబర్-3 "యుబిఐ"కాలనీ
శ్రీనివాస నిలయం 3వ అంతస్థు , బంజాహిల్స్ -హైదరాబాద్
8520007444 8297779999

నేటిధాత్రి


# జిల్లాల అనుబంధం

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ

**జహీరాబాద్ నేటిధాత్రి:**
న్యాల్కల్ కస్తూర్బా గాంధీ పాఠశాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు చూసి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.



## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక చేయూత



- ఆటో డ్రైవర్లకు ఆరోగ్య బీమా పథకంకు కృషి.
- ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య


**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
నిత్యం రోడ్ల పై తిరుగుతూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు వారి ఆరోగ్యం పై జాగ్రతలు తీసుకోకుండా అనారోగ్యాల బారిన పడుతున్నారని, వారికి ఎలాంటి ఆరోగ్య బీమాలపై సరైన అవగాహన ఉండట్లేదని అందుకే ఆటో డ్రైవర్లకు ఆరోగ్య భీమా పథకం అమలు చేయించేందుకు కృషి చేస్తానని రామకృష్ణాపూర్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని కనకదుర్గ కాలనికి చెందిన ఆటో డ్రైవర్ కొండ్ర రవి అనారోగ్యానికి గురై గత వారం మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిది చాలా పేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని వారి కుటుంబానికి రామకృష్ణాపూర్ ఆటో యూనియన్ సభ్యులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఎనగంటి సంపత్, ఉపాధ్యక్షులు పాక అంజయ్య, ప్రధాన కార్యదర్శి జీడి రవి, చెన్నాల సారయ్య ,ముల్కల నరసయ్య, ఆల్క పున్నం, వాసం సది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ది చేకూరుస్తున్నాం: ప్రణవ్

- కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి అంటే భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.
- పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల పంపిణీ.
- జమ్మికుంట పట్టణ,వీణవంక,జమ్మికుంట మండలాల పరిధిలోనీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.
- ఏకే 47 అయి జనాలను హింసిస్తావా?
- కాంగ్రెస్ లో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై అనేక కేసులు..



**జమ్మికుంట, (నేటిధాత్రి)**
జమ్మికుంట వినాయక గార్డెన్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడతల ప్రణవ్ పంపిణీ చేశారు అనంతరం విలాకర్ల సమావేశంలో మాట్లాడుతూ జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు. జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.



### సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం..

సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని,ప్రోటోకాల్,ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?. సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు. లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.

## చిన్నపిల్లల్లో పెరుగుతున్న గుండెపోటు ప్రమాదం

**జహీరాబాద్ నేటిధాత్రి:**
పిల్లలు ఏమీ తినకుండా గంటల తరబడి కూర్చోవడం వల్ల వారి జీవక్రియ రేటు క్షీణించడం, హైపోగ్లైసీమియా వారి గుండె సమస్యలను పెంచడం వంటి సమస్య పిల్లల్లో కనిపిస్తుంది. గుండెపోటు.. ప్రస్తుతం చాలా మంది పిల్లలు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. గుండెపోటు అనేది తీవ్రమైన సమస్య. దీని ప్రమాదం పెద్దలు మరియు పిల్లలలో పెరుగుతోంది. నిజానికి శరీరంలో రక్తం అడ్డుగా ఉన్నప్పుడు గుండె కండరాలు సక్రమంగా పని చేయకపోవడమే కాకుండా గుండెపోటు వంటి తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పిల్లలు ఏమీ తినకుండా గంటల తరబడి కూర్చోవడం వల్ల వారి జీవక్రియ రేటు క్షీణించడం, హైపోగ్లైసీమియా వారి గుండె సమస్యలను పెంచడం వంటి సమస్య పిల్లల్లో కనిపిస్తుంది.



### వ్యాయామం లేకుండా ఉండటం..

కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా పాఠశాలలు మూసివేయబడ్డాయి. పిల్లలు ఆడుకోవడం మానేశారు. టీవీ, మొబైల్, ల్యాప్టాప్ ముందు కూర్చుని ఇంట్లో ఏదో తిన్నారు. రోజంతా ఒకే చోట కూర్చుంటే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువ. నేటి పిల్లలు మొబైల్ ఫోన్ కి అడిక్ట్ అయ్యారు.. అంటే దానికి బానిసలై మైండ్ ని బలహీనపరుస్తున్నారు.

### పిల్లల్లో ఒత్తిడి..

ఇది పిల్లలలో ఒత్తిడి సమస్యలకు దారి తీస్తుంది. ఒత్తిడి కారణంగా వారికి గుండె సమస్యలు కూడా వస్తాయి. రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం, మొబైల్ వాడడం, అందులో గేమ్లు ఆడడం, తెల్లవారుజామున నిద్రలేవడం వంటివన్నీ రోగాలకు కారణమవుతున్నాయి.

### పిల్లల్లో ఊబకాయం సమస్య ..

ఊబకాయం సమస్య కూడా పిల్లల్లో గుండెపోటుకు దారి తీస్తుంది. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల ఈ అలవాట్లపై దృష్టి పెట్టాలి. వారితో సమయం గడపాలి.

### పిల్లలు తినే ఆహారం..

పిల్లలు ఒత్తిడితో గుండెపోటు వంటి వ్యాధుల బారిన పడకుండా వారి శారీరక దృఢత్వంపై కూడా తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే పిల్లలకు వీలైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని ఇవ్వాలి. బయటికి వెళ్లినప్పుడు చాలా అరుదుగా బయటి ఆహారాన్ని తినవచ్చు. కానీ, క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలో ఊబకాయం ఏర్పడుతుంది.

## రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఎన్ఎమ్ఎన్ఎఫ్ పథకంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి డివిజన్ ఏడిఏ ప్రియదర్శిని హాజరై రైతులకు సేంద్రియ సాగు గురించి సలహాలు సూచనలు తెలియజేశారు. ఆయిల్ ఫాం పంట సాగులో మెలకువలతో పాటు పంట సాగుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి హార్టికల్చర్ ఆఫీసర్ రోహిత్ రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి త్రివేదిక, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ఫిర్యాదుకు స్పందించిన నగరపాలక సంస్థ అధికారులు

- పాత మంచిర్యాల పార్కులో పారిశుధ్య చర్యలు ప్రారంభం



**మంచిర్యాల, నేటిధాత్రి:**
మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలోని పాత మంచిర్యాల శ్రీలక్ష్మీ నగర్ లో ఉన్న పట్టణ ప్రకృతి వనం ( పార్క్ లో నగరపాలక సంస్థ సిబ్బంది శుక్రవారం పరిశుభ్రత, పారిశుధ్య పనులు ప్రారంభించారు. అందరికీ ఆహ్లాదం పంచాలనే ఉద్దేశంతో రూ. 90 లక్షల వ్యయంతో శ్రీలక్ష్మినగర్ లో నిర్మించిన పార్క్ నిర్వహణ సరిగా లేదని, వాకింగ్ ట్రాక్ లో గడ్డి మొలచి, చెత్త పొగయిందని,తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గత సోమవారం జరిగిన ప్రజావాణి లో పాత మంచిర్యాల కు చెందిన గోగు సురేష్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పత్రికలో వార్తలు రావడంతో స్పందించిన నగర పాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. పారిశుధ్య సిబ్బంది వాకింగ్ ట్రాక్ లో పెరిగిన గడ్డి తొలగించి శుభ్రం చేశారు. 3 రోజుల్లో పారిశుధ్య చర్యలు పూర్తిచేస్తామని, మంచిర్యాల నగర పాలక సంస్థ పర్యావరణ అధికారి ప్రవీణ్ తెలిపారు. ఫిర్యాదు చేసినప్పుడే కాకుండా వారం రోజుల కొకసారి ఈ పార్క్ లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఈ పార్క్ లో వాకింగ్, వ్యాయామం చేసే వారు కోరుతున్నారు. 3 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ పార్క్ లో చెట్ల మధ్య ఖాళీ మైదానం లో పెరిగిన పిచ్చి గడ్డి మొక్కలు తొలగించి ఇసుక నింపి పిల్లలు ఆదుకోవడానికి వీలుగా ఆట పరికరాలతో ప్లేయింగ్ జోన్ తయారు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ఈ విషయం పై ప్రజా ప్రతినిధులు,అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## న్యాల్కల్ KGBV హాస్టల్లో విద్యార్థినులకు అస్వస్థత

**జహీరాబాద్ నేటిధాత్రి:**
న్యాల్ కల్ లో కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో ఐదుగురికి విద్యార్థులు అస్వస్థతకు గురి . విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. జహిరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి సంగారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పరీక్షల నిమిత్తం పంపించారు. విద్యార్థుల ఆరోగ్యం క్షేమంగానే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. గతంలో జరిగిన విద్యార్థులకి మళ్లీ అస్వస్థత గురి కావడం చర్చనీ అంశం . వర్షాకాలం పరిశుభ్రత లోపించిందా ఆహారం లోపమా తెలియాల్సిందే. జిల్లా అధికారులు పర్యవేక్షణ లోపించింది . వెంటనే తహసిల్దార్ ప్రభులు మండల గిర్ధవర్ శ్యామ్ రావు హాస్టల్ లో పరిస్థితులను పరిశీలించారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కమిషనర్ రాజలింగు

**మందమర్రి నేటిధాత్రి**
మందమర్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు అన్నారు. శుక్రవారం రోజు మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ లో మున్సిపల్ సిబ్బందితో కలిసి పిచ్చి మొక్కలను తొలగించడం, కాలువల్లో పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయడం వంటి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, “సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న ఈ కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటించాలి,” అని సూచించారు. ప్రజల భాగస్వామ్యం ఉండే వినూత్న శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



## ఇచ్చిన హామీలను నెర వేర్చనున్న మాజీ మంత్రి కేటీ రామారావు

**తంగళ్ళపల్లి నేటిధాత్రి**
తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కర్క బోయిని కుంటయ్యకు వారి కుటుంబ సభ్యులను సిరిసిల్ల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కలిసిన బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు. ఈ సందర్భంగా. ఇటీవల పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య పాల్గొన మాజీ ఎంపిటిసి కుంటయ్యకు టుంబానికి ఇచ్చిన హామీ ప్రకారం తన చిన్న కుమార్తె పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి అలాగే పెద్ద కుమార్తె వివాహ పూర్తి బాధ్యతను తమదేనని. కుంటయ్య కుటుంబానికి తెలియజేసిన మాజీ మంత్రి కేటీ రామారావు. ఇట్టి కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు తో పాటు. జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య. తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు. టే స్కబ్. చైర్మన్ కొండూరి రవీందర్రావు మాజీ జెడ్పిటిసి అరుణ. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కళ్యాణికని సింగరేణి ఉన్నత పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహించారు



**మందమర్రి, నేటిధాత్రి**
ఈరోజు మందమర్రి ఏరియా హాస్పిటల్, సింగరేణి ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నత పాఠశాల, కళ్యాణికని యందు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య స్థితిని పరిశీలించి, వారికి రక్తంలోని హీమోగ్లోబిన్ స్థాయి, శారీరక బలహీనత తదితర విషయాలపై పరీక్షలు చేపట్టారు. పరీక్షల అనంతరం, బ్లడ్ తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికీ అవసరమైన ఔషధాలు, విటమిన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడేలా, ముందస్తు వైద్య జాగ్రత్తలతో కూడినదిగా ఏర్పాటుచేయబడింది. పిల్లల ఆరోగ్యం పట్ల సింగరేణి సంస్థ చూపుతున్న చొరవకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక వర్గం, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే జిఎస్ ఆర్

**భూపాలపల్లి, నేటిధాత్రి**
భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను సీజీఎఫ్ నిధులతో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి రూరల్ మండలం ఆజంనగర్, గొల్లబుద్దారం గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఆజంనగర్ గ్రామంలో రూ. 10 లక్షలతో శ్రీ శివ కేశవస్వామి దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గొల్లబుద్దారం రూ. 50 లక్షలతో శ్రీ రామాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం రామాలయంలో ఎమ్మెల్యే మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలం అధ్యక్షుడు సుంకర రామచంద్రయ్య తాసిల్దార్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## వ్యక్తిపై దాడి కేసులో నిందితుని అరెస్టు.. రిమాండ్ కు తరలింపు




**జహీరాబాద్ నేటిధాత్రి:**
ఉద్దేశపూర్వకంగా వ్యక్తిపై దాడి చేసిన కేసులో నిందితున్ని అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని మహేంద్ర కాలనీకి చెందిన కొత్తగోళ్ల హర్షవర్ధన్ తండ్రి శివకుమార్ శాంతినగర్ కు చెందిన పాలింకర్ కమల్ కుమార్ పై పాత కక్షలు మనసులో పెట్టుకొని బుధవారం రాత్రి బీరు సీసా తో కమల్ మెడపై, నడుంపై పొడిచి పారిపోయాడన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ



# 'మహిళలకు 50% రిజర్వేషన్లు'

**జహీరాబాద్ నేటిధాత్రి:** సంగారెడ్డి: జహీరాబాద్లో ఇందిరా శక్తి విజయోత్సవ వేడుకల్లో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించబడుతున్నాయని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో 50% రిజర్వేషన్లు, అసెంబ్లీలో 33% రిజర్వేషన్లకు ఇప్పటికే ఆమోదం లభించిందని, పార్లమెంట్లోనూ త్వరలో 33% రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. అనంతరం వడ్డీ లేని రుణాలు, భీమా చెక్కులను పంపిణీ చేశారు.



# శాయంపేట మండలం బిఆర్ ఎస్వికాలేజ్ కమిటీ ఎన్నిక

➤ఈనెల 21న శిక్షణ కార్య క్రమం విజయవంతం చేద్దాం

**శాయంపేట, నేటిధాత్రి:**
ఈనెల 21న హైదరాబాద్ జరగబోయే బిఆర్ఎస్వి శిక్షణ తరగతుల కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షునిగా భోగి అభిలాష్ ప్రధాన కార్యదర్శిగా బండారి సిద్దు గౌరవాధ్యక్షులుగా పెద్దిరెడ్డి సాయిరాంరెడ్డి ఉపా ధ్యక్షులుగా గడ్డిఓమేష్ కార్యదర్శిగా రాయిశెట్టి శివకుమార్ మహిళాఅధ్యక్షు రాలిగా ఎండి సానియా ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే సానియా ఉపాధ్యక్షులుగా దార హారిక కార్యవర్గ సభ్యులుగా మార్త నాగచరన్ చల్లసిద్ధార్థ్ లోకల బోయిన భరత్ బూర వరుణ్ గడ్డబోయిన మహేందర్ బాసా ని విగ్నేష్ దిండిగాల సాయి చరణ్ తాటికొండ సోమిత్



చింతం అక్షయ,అర్చన, నిఖిల తదితరులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు తెలిపారు వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించి విద్యపాలన కొన సాగించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కూతాటి రమేష్ బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి బిఆర్ఎస్వి మండల నాయ కులు కోలా లక్ష్మణ్ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతాం


♦ వరంగల్ వనమహోత్సవంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ
♦ వరంగల్ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి. మంత్రి కొండా సురేఖ
♦ అట్టహాసంగా సాగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు..
♦ వరంగల్ తూర్పులో నూతన రేషన్ కార్డుల పంపిణీ..

**వరంగల్, నేటిధాత్రి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వన మహోత్సవము కార్యక్రమంలో భాగంగా అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనీ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అటవి పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. అలాగే
వరంగల్ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి అని, వన మహోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలను నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని అన్నారు. అడవి ప్రాంతాలలో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాళిక అమలు చేశామని, ఐదు శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా వనంహోత్సవాన్ని 100% పూర్తి చేస్తాం మంత్రి తెలిపారు.

## అట్టహాసంగా సాగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు..





శుక్రవారం వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, వరంగల్ తూర్పు నియోజకవర్గ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిన మంత్రి కొండా సురేఖ. మహిళలకు ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళా సంఘాలకు 2 కోట్ల 41 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

## వరంగల్ తూర్పులో నూతన రేషన్ కార్డుల పంపిణీ..

వరంగల్ మండలం పరిధిలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు మంత్రి కొండా సురేఖ. నగరంలో 21వ డివిజన్ లోని ఓ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ మండల ప్రజలకు నూతన రేషన్ కార్డులు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సంధ్యారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీఓ, వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, వరంగల్ మండలం సిబ్బంది, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తంగళ్ళపల్లి మండలం పద్మ నగర్ లో ద్విచక్ర వాహనాల దొంగతనం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి**
తంగళ్ళపల్లి మండలం పద్మ నగర్లో. రెండు ద్విచక్ర వాహనాలు దొంగతనం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ. దీనిపై తంగళ్ళపల్లి ఎస్సై. పద్మ నగర్ గ్రామానికి వెళ్లి. పూర్వపరాలు సేకరించి. వాహనాలు దొంగిలించడం. ఎలా జరిగిందని. దానిపై విచారణ చేసి పూర్వపరాలు పరిశీలించి. వాటికి సంబంధించి సిసి ఫుటేజీలు రికవరీ చేసుకొని. సంబంధిత వాహనాల బాధితుల దగ్గర. పలు విషయాలు సేకరించి. వాటిపై విచారం జరుపుతున్నట్ల తంగళ్ళపల్లి ఎస్సై తెలియజేశారు. తంగళ్ళపల్లి లో



ఫర్టిలైజర్ షాప్ యజమాని ప్రణయ్ పల్సర్ బైక్ కూడా దొంగతనానికి గురైనట్టు విచారంలోకి తేలిందనివీటిపై ఇంకా లోతుగా విచారణ జరిపి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా విచారణ చేపట్టిన తంగళ్ళపల్లి ఎస్సై తెలిపారు

# వెల్లంపల్లి గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం

♦ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మండల స్పెషల్ ఆఫీసర్,ఎంపిడిఓ
♦ కార్యక్రమంలో భాగస్వాములు అయినందుకు ధన్యవాదాలు-ఎంఈఓ రమాదేవి



**పరకాల నేటిధాత్రి**
మండల పరిధిలోని వెల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి రమాదేవి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ విజయ భాస్కర్ మరియు పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించి వాటి ఎదుగుదల కోసం దోహద పడినప్పుడే వనమహోత్సవానికి అర్థమని, మొక్కలవల్ల కాలుష్యాన్ని నివారించడంతోపాటు,సకాలంలో వర్షాలు వచ్చి దేశం సుభిక్షంగా ఉండడానికి ఉపయోగపడతాయని,అలాగే మనిషి జీవితంలో ప్రతి సందర్భంలో మొక్కల ద్వారా ఎన్నో అవసరాలు తీరుస్తాయని కావున ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని అన్నారు. ఒకప్పుడు అడవులు బాగా ఉండటం వల్ల కోతులు వాటి స్థావరంలో ఉండేవని,కానీ ప్రస్తుతం మన స్వార్థం కోసం వాటిని నరికి వేయడం వలన అవి మన ఇళ్లల్లో చొరబడి ఇబ్బందులు కలిగిస్తున్నాయని తిరిగి అవి అడవుల్లో చేరాలంటే మొక్కలు నాటి పెంచి పోషించినప్పుడే సాధ్యమవుతుందని,మొక్కలే మనిషికి జీవనాధారం అని మొక్కలను పెంచి కాలుష్యాన్ని తగ్గించే బాధ్యతను మా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తీసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొల్లం నవీన్,ఎన్ బాబు,అజ్మీరా రాజారాం,జయ,అనిత,అల్లం అనూష,తోట శ్యాంప్రసాద్, అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ సింగ్,రవి,రానా,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,సిబ్బంది,అంగన్వాడి టీచర్లు బొట్ల రమాదేవి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన గంట రవికుమార్



**నేటిధాత్రి, వరంగల్.** వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంటా రవికుమార్, వరంగల్ తూర్పు నియోజకవర్గం, శివనగర్ 34వ డివిజన్లో ఇటీవలే మరణించిన పెరుగు సదానందం కుటుంబాన్ని, ఖిలావరంగల్, 38వ డివిజన్ పడమరకోటలో ఓబిసి మోర్చా డివిజన్ అధ్యక్షులు వేల్పుల నందు తండ్రి వేల్పుల సంతోష్ కుటుంబాన్ని, బిజెపి కార్యకర్త కుటుంబాన్ని, 39 డివిజన్ తోట్లవాడలో నమస్తే తెలంగాణ పత్రిక ఫోటోగ్రాఫర్ శ్యామ్ యొక్క బార్య చకినాల సువర్ణ ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన సంగతి తెలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు అలాగే, 40వ డివిజన్ లో ఉర్సు బొడ్రాయి దగ్గర తెలంగాణ న్యూస్ రిపోర్టర్ కొండమీది రాజన్ బాబు తల్లి అనంతమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనో ధైర్యాన్ని కల్పించారు వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. వారితో పాటు వెళ్లిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నోముల రతన్, సోషల్ మీడియా తూర్పు కన్వీనర్ ఇనుముల అరుణ్, జిల్లా ప్రచార కార్యదర్శి ఎల్లబోయిన చంద్రమోహన్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, అంకాల జనార్ధన్, మద్దూరి శివ, రాధారపు మహేష్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, ముత్తినేని రవి, మాచర్ల చిన్నారావు, మున్నా, అరబాక హరీష్ మరియు తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి జిల్లాలో తగ్గిన ఎంపీటీసీ స్థానాలు




**నేటిధాత్రి, వరంగల్**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. గతంలో 792 ఎంపీటీసీలు ఉండగా, కొన్ని గ్రామాలు వరంగల్ మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఇప్పుడు 778కి తగ్గాయి. అయితే జడ్పీ స్థానాలు మాత్రం 71 నుంచి 75కి పెరిగాయి. సీరోలు, ఇనుగుర్తి, మల్లంపల్లి, గోరికొత్తపల్లి కొత్త మండలాలుగా ఏర్పడ్డాయి. 75 జడ్పీ, 778 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు రూట్ మ్యాప్లు సిద్ధం చేస్తున్నారు అధికారులు.

# ప్రత్యేక పూజలు చేసి గుడిపల్లి గేట్లు ఎత్తి దిగువ కాలువలకు నీటిని విడుదల చేసిన ఎంపీ ఎమ్మెల్యేలు

**వనపర్తి నేటిదాత్రి,**
కల్వకుర్తి ఎత్తిపోతల గుడిపల్లి దగ్గర ప్రత్యేక పూజలు ఎంపీ ఎమ్మెల్యేలు చేసి రిజర్వాయర్ గేట్లను ఎత్తి దిగువ కాలువలకు నీటిని విడుదల చేశారు నాగర్కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లురవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి డి సి సి బి అధ్యక్షులు కేతపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మన్నేజీవన్ రెడ్డి అధికారులు కాంగ్రెస్ పార్టీ నేతలు రైతులు పాల్గొన్నారు



# టీ.ఎస్.జే.యూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రజిత

**నేటిధాత్రి, వరంగల్.**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జేయూ) మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన జర్నలిస్ట్ పోచంపల్లి రజిత శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆమె ఎన్నికను ప్రకటించారు. రజితతో పాటు మహిళా



విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కు చెందిన జర్నలిస్ట్ తాటికొండ రజని నాయుడుని ఎన్నుకున్నారు. అలాగే టీఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం అప్పగించి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు, అన్ని జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్ట్ నేతలు పాల్గొన్నారు.



**టి ఎస్ జె యు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కు చెందిన జర్నలిస్ట్ తాటికొండ రజని నాయుడు కు నియామక పత్రాన్ని అందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు.**

# స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సహకార సం ఘుఎన్నికల నిర్వహించాలి

✸ అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్య దర్శి బాసని బాలకృష్ణ



**శాయంపేట, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సహకార సంఘా ల ఎన్నికలు నిర్వహించాలని అఖిలభారత పద్మశాలి సం ఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు ఎన్నికలునిర్వహిం చకపోవడంతో కార్మికులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 7 సంవత్సరాలుగా ఇన్చార్జిల పాలనలో చేనేత సహకార సంఘాలు నడవడం జరుగు తుందని గత ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నిక లు పెట్టిన పాపాన పోలేదని వాపోయారు. ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి చేనేత సంఘాల బలోపే తానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు.

# రైల్వే జీఎం ని కలిసిన ఎమ్మెల్యే నాయిని

● కాజీపేట బస్ స్టాండ్ ఏర్పాటు స్థల ప్రక్రియ వేగవంతం చేయాలని వినతి
● కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరిన ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ, నేటిధాత్రి:**
సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ గా నూతనంగా నియమితులై నేడు కాజీపేటకు విచ్చేసిన శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ్ ని కాజీపేట రైల్వే స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి , కూడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు శ్రీ విష్ణు వర్ధన్ శాలువాతో సత్కరించి నూతన జీఎం కి ఎమ్మెల్యే నాయిని స్వాగతం తెలిపారు. హనుమకొండ నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కి రోడ్డు మార్గం కాజీపేట మీదుగా ఉన్నదని కాజీపేట లో బస్ స్టాండ్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. గతంలోనె రైల్వే శాఖకు కాజీపేట రైల్వే స్టేడియం లో ఉన్న స్థలాన్ని మంజూరు చేయాలని కోరడం జరిగిందని బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థల కేటాయింపు ప్రక్రియ సానుకూల దృక్పథంలో వేగవంతం చేయాలని లేక ద్వార పేర్కొన్నారు. కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ,ఉపాధి రంగాల్లో 50% ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గతంలో ఆగిపోయిన రైళ్లను పునః ప్రారంభించి కాజీపేటలో హోల్డింగ్ కల్పించాలని కోరారు. రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జంట నగరాలుగా ఉన్న ఈ ప్రాంతంలో రైల్వే డివిజన్ ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. ఎమ్మెల్యే నాయిని కోరిన అంశాలపై సానుకూలంగా స్పందించిన జీఎం ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

▸▸పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



ములుగు జిల్లా, నేటిధాత్రి: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ఉపాధ్యక్షులు కందికొండ గంగరాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి భిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంగ్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని నాయుడు, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం భిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఈనెల 23,న విద్యాసంస్థల బంద్

- ❋ప్రభుత్వ విద్య రంగం పరిరక్షణకై ఉద్యమిద్దం
- ❋ఫీజులు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- ❋ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ❋పి డి ఎస్ యు, ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు, ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్



తొర్రూరు డివిజన్, నేటిధాత్రి

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు స్థానిక తొర్రూరు శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కళాశాలలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ సన్నాహక సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు ఎండి అమీర్, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు బానోతు రవీందర్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ గుగులోత్ అరుణకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపించడం లేదని విమర్శించారు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల మీదున్న ప్రేమ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యాసంస్థల మీద లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం లాలూచీ విధానానికి నిదర్శనం అధ్యయనం ఎవరికివారు ఇష్టానుసారంగా వారికి నచ్చిన విధంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల నుండి మొత్తుకుంటూ వసూలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు పాఠశాలలో వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని స్టేషనరీ సైతం తమ పాఠశాలలోనే విక్రయిస్తూ విద్యావ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల తీరు కనిపిస్తుందన్నారు డొనేషన్ల పేరుతో పాటు ఫీజులు అధికంగా వసూలు చేయడంతో పాటు యూనిఫాంలో పుస్తకాలు తమ వద్ద కొనుగోలు చేయాలంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. 23న జరిగే బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి తల్లిదండ్రులు బంద్ కు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లకావత్ సతీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్, పిడిఎస్యు నాయకులు శ్యామ్, ఏఐఎఫ్డిఎస్ రామ్ చందర్, విష్ణు, మనోజ్, రాకేష్ లు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వికలాంగుల మరియు ఎం ఆర్ పి యస్ మండల సమీక్షా



మహాదేవపూర్ నేటిధాత్రి సమావేశం వికలాంగులకు 6000 ఫించన్ వితంతువులకు 4000 ఫించన్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిఇచ్చినా మాట ప్రకారం వారి హక్కులు అమలు చేయాలని మంద కృష్ణమాదిగ ఈ నెల 25 రానున్న తరుణం లో భూపాల పల్లి జిల్లాలో సమీక్ష సమావేశం ఏర్పాటుకు మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య వికలాంగుల మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కొమురయ్య తదితరులు సమావేశంలో పాల్గొనడం అయినది

## మధ్యాహ్న భోజనం ను పరిశీలించిన అధికారి



ఇబ్రహీంపట్నం. నేటిధాత్రి

మండలంలోని కోమటి కొండాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం ను మండల వ్యవసాయాధికారి మరియు %ఎంఎ% ఇన్స్పెక్టింగ్ అధికారి రాజుకుమార్ పరిశీలించారు.మధ్యాహ్న భోజనం తయారీలో వాడుతున్న కూరగాయలు, వంటనూనె, పప్పులు, బియ్యం నిల్వలను, వంటగది పరిసరాలు, విద్యార్థుల హ్యాండ్ వాష్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మెను ప్రకారం ప్రతి రోజు రుచికరమైన భోజనం ను విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు గద్దం శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## సకాలంలో స్పందించిన విద్యుత్ సిబ్బంది



నేటిధాత్రి, పోచమ్మమైదాన్

వరంగల్ 13వ డివిజన్, ఒయాసిస్ స్కూల్ గల్లీలో భారీ వాహనాలు వెళ్లడం వల్ల, స్కూలు గోడను ఆనుకుని ఉన్న కరెంట్ స్తంభానికి గల సర్వీస్ వైరు తెగిపడింది., తెగిన తీగలకు కరెంట్ సరఫరా అవుతుండటంతో భయాందోళనకు గురైన వాహనదారులు. స్థానికులు వెంటనే కరెంట్ ఏఈ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, వెంటనే తమ సిబ్బందిని పంపి సమస్యను సకాలంలో పరిష్కరించారు. విద్యుత్ అధికారికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు స్థానికులు.

# జిల్లా వికలాంగుల

## ఎం ఆర్ పి యస్ మండల సమీక్షా సమావేశం

❋వికలాంగులకు, వితంతువులకు ఫిన్షన్ పెంచి ఇవ్వాలి మండల అధ్యక్షులు



మహాదేవపూర్, నేటిధాత్రి

ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు చెంద్రమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో భాగంగా వికలాంగులకు 6,000 ఫించన్ వితంతులకు 4,000 ఫించన్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిఇచ్చినా మాట ప్రకారం వారి హక్కులు అమలు చేయాలని కోరారు. మంద కృష్ణమాదిగ ఈ నెల 25 న రానున్న తరుణం లో వికలాంగుల మరియు వితంతువుల ఫిన్షన్ గురించి భూపాల పల్లి జిల్లాలో సమీక్ష సమావేశం ఏర్పాటుకు సన్నాహక కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య, వికలాంగుల మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కొమురయ్య, తదితరులు సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## తోసినంత.గుండె సమస్యకు

## ఆర్థిక సహాయం కోరిన.సామల్ల లక్ష్మీనారాయణ



రాయికల్. నేటిధాత్రి

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ గారు గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు తక్షణ చికిత్స అవసరమవుతున్నదిగా వైద్యులు సూచించారు అయితే, లక్ష్మీనారాయణ గారి కుటుంబ పరిస్థితి దారుణంగా ఉండటంతో అవసరమైన మందులు కొనడం, చికిత్స చేయించుకోవడం సాధ్యపడడం లేదు ఈ నేపథ్యంలో, ఆ కుటుంబానికి తోచినంత ఆర్థికంగా తోడ్పడాలని మనసున్న ప్రతి ఒక్కరినీ కోరుతున్నాము. మీరు చూపించే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి పెద్ద ఆధారంగా నిలుస్తుంది. మానవతా దృక్పథంతో ముందుకొచ్చి, బాధితుడికి మన వంతు సహాయం చేయగలమని ఆశిస్తున్నాను 284710100072837 ఫోన్ పే:%ం% గూగుల్ పే.9177289967 కొమ్ముల విగ్నేష్

## మరో వాహనానికి సైడ్ ఇవ్వబోయి టిప్పర్ బోల్తా




కొత్తగూడ, నేటిధాత్రి: మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గాదె వాగు చిలుకమ్మ నగర్ మధ్యలో గల కల్వర్టు లో ప్రమాదవశాత్తు టిప్పర్ బోల్తా 3049 నెంబర్ గల టిప్పర్ డస్ట్ తీసుకొస్తుండగా గాదె వాగు సమీపంలో మూలమలుపు వద్ద మరో టిప్పర్ కు సైడ్ ఇస్తుండగా బోల్తా పడిన టిప్పర్ తప్పిన పెను ప్రమాదం లో డ్రైవర్ సురక్షితం గా బయటపడ్డారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# మన్నాపూర్: పేకాట రాయుళ్ల అరెస్టు

జహీరాబాద్ నేటిధాత్రి:

మొగుడంపల్లి మండలంలోని మన్నాపూర్ గ్రామ శివారులోని పామ్ ల్యాండ్ లో పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం మన్నాపూర్ గ్రామ శివారులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రహస్యంగా పేకాడుతున్న నలుగురిని పట్టుకొని వారి దగ్గర నుంచి రూ 4650 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపారు.



## ఇటిక్యాలలోఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పత్రాలు పంపిణీ



రాయికల్. నేటిధాత్రి:

రాయికల్.మండలం ఇటిక్యాల గ్రామంలో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం రోజున గ్రామపంచాయతీ .ఆవరణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజేష్, నాయకులు, ఆదిరెడ్డి, జలంధర్ రెడ్డి, గంగారెడ్డి, సాయ గౌడ్, స్వామి రెడ్డి, గంగాధర్, లక్ష్మణ్, మహేష్, ముత్యన్న, శేఖర్,హనుమాన్లు, రాజారాం, జాకీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ఏలేటి సౌమ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాలలోఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పత్రాలు పంపిణీ

రాయికల్, నేటిధాత్రి:

రాయికల్.మండలం ఇటిక్యాల గ్రామంలో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం రోజున గ్రామపంచాయతీ .ఆవరణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజేష్, నాయకులు, ఆదిరెడ్డి, జలంధర్ రెడ్డి, గంగారెడ్డి, సాయ గౌడ్, స్వామి రెడ్డి, గంగాధర్, లక్ష్మణ్, మహేష్, ముత్యన్న, శేఖర్,హనుమాన్లు, రాజారాం, జాకీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ఏలేటి సౌమ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి శాఖాంబరి గోరింటాకు అలంకరణ

వనపర్తి, నేటిధాత్రి,

వనపర్తి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన శాకంబరి గోరింటాకు అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాం మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కలకొండ భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాదం పంపిణీ చేశామని వారు పేర్కొన్నారు ఆర్యవైశ్య మహిళా భక్తులు ఆర్యవైశ్యులు పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు నాగబండి యాదగిరి చిన్న పండరయ్య లారీ వేణుగోపాల్ కాలూరి శ్రీనివాసులు శెట్టి గుడేల్లి అశోక్ వై వెంకటేష్ లగిశెట్టి సాయి ప్రసాద్ ఈపూరి ప్రభాకర్ పాలాది శ్రీనివాసులు ఆర్యవైశ్య సంగం మహిళా నేతలు అనంత ఉమావతి గుబ్బ మాధవి కొండూరు మంజుల ప్రవీణ్ కొంపల శ్రీలక్ష్మి ఆకుతోట సుప్రియ పిన్నం వసంత నరేందర్ కూన హై మావతి తదితరులు పాల్గొన్నారు



## 24 వ వార్డులో చెట్లను తొలగించిన మున్సిపల్ కార్మికులు

వనపర్తి నేటిధాత్రి,

వనపర్తి పట్టణంలోని 24వ వార్డులో విద్యుత్ సిబ్బంది చెట్లను కొట్టించి వేశారని వారు పని ముగించుకొని చెట్ల కొమ్మలు రోడ్లపైన ఉండడం వల్ల వీ24 వ వార్డు ప్రజలు వార్డు ప్రజా సేవకుడు వజ్రాల రమేష్ దృష్టికి తీసుకుపోవడముతో ఈ విషయము కమిషనర్ కి సమాచారం ఇచ్చినాని రమేష్ తెలిపారు వెంటనే స్పందించిన కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని పంపించి చెట్లను తరలించారని చెప్పారు మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి కి వజ్రాల రమేష్ వార్డు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అధైర్య పడొద్దు అండగా ఉంటాం బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు



జహీరాబాద్, నేటిధాత్రి:

గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో జహీరాబాద్ పట్టణంలోని హోతికె వద్ద పది ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 36 కోట్ల వ్యయంతో 660 డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించడం జరిగింది.. రాజకీయాలకతీతంగా అధికారులు లాటరీ పద్దతిలో డ్రా తీసి లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది .2023 సంవత్సరం అక్టోబర్ 7 అప్పటి జిల్లా మంత్రివర్యులు హరీష్ రావు గారు, స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు గారితో కలిసి లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలను అందజేశారు. రెండు సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఇప్పటికీ అధికారులు లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పజెప్పలేరు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామారపు కిరణ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్స్ ను లబ్దిదారులకు అందజేయడంలో ప్రస్తుత ప్రభుత్వ అధికారుల అలసత్వం తగదని అన్నారు.గతంలోనే లబ్దిదారులను ఎంపిక చేసి పట్టాలను అందించిన కూడా తిరిగి అధికారులు లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయడం వల్ల లబ్దిదారులు ఆందోళనకు గురవుతున్నారు అని అన్నారు.. లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ లను అప్పజెప్పాలని లేనియెడల %బీఆర్% పార్టీ ఆధ్వర్యంలో లబ్దిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు... కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు బండి మోహన్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాకేష్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివప్ప,సీనియర్ నాయకులు తులసి, పురుషోత్తం రెడ్డి, నర్సింహ రెడ్డి,అలీ, గణేష్, నరేష్ రెడ్డి, దీపక్ అప్పి, ప్రవీణ్ మెస్సి తదితరులు పాల్గొన్నారు...

# నందన వనం పార్కులోని సౌకర్యాలను మెరుగుపరచాలి ఏఐటీయుసి



**శ్రీరాంపూర్,(మంచిర్యాల), నేటిధాత్రి:** సిసిసి టౌన్షిప్ లో గల నందన వనం పార్క్ లో మౌలిక సౌకర్యాలను మెరుగుపరచాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా మాట్లాడుతూ.. సింగరేణి ఏరియాలలో అతిపెద్ద ప్రాంతమైన శ్రీరాంపూర్ డివిజన్ లో దాదాపు 9,000 మంది కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మానసిక ఉల్లాసం కోసం వారి కుటుంబ సభ్యులు పిల్లలతో కలిసి సాయంత్రం వేళలో పార్కుకు వెళితే అక్కడ సరైన సౌకర్యాలు,మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నందన వనం పార్కులో సరిపడేంత వెలుతురు లేదని, వాకింగ్ ట్రాక్ సరిగా లేదని వాటర్ ఫౌంటెన్ కూడా సరిగా పనిచేయడం లేదని అన్నారు. పార్కుకు వచ్చే వారికి సరిపడ బెంచీలు లేవని,పార్కుకు వచ్చే సందర్శకుల వాహనాల పార్కింగ్ లేదని దీనివల్ల రోడ్డుపైనే పార్కింగ్ చేసే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. చెత్తబుట్టలు లేకపోవడం వల్ల పార్కులో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుందని,చిన్నపిల్లలు ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పిల్లల ఆట సామాగ్రిలు సరిగా లేవని తదితర సమస్యలపై యాజమాన్యం వెంటనే స్పందించి పార్కులో మెరుగైన సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఫామ్ ఆయిల్ పంటతో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ



- రైతులందరికీ ప్రభుత్వం ఆసరా.
- రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా, నేటిధాత్రి:**

రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర ల తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట్ మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, ఐదు (5) ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామికి శుభాభినందనలు తెలిపారు. నాలుగు(4) సంవత్సరాలు ఆయిల్ ఫామ్ తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కె ఎన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు రూ. 17,463/- నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు. రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల నేలాల్లో సాగు చేయవచ్చని, బై బ్యాక్, ఏర్పాటు చేయగల పంట ఆయల్ ఫామ్ అని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా జిల్లా మంత్రి చొరవ వల్ల మంజూరు కావడం జరిగిందని తెలిపారు. హో ఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 2002-23వ సంవత్సరంలో 820 ఎకరాలు 2023-2024 సంవత్సరంలో 834 ఎకరాలు 2024-25 వ సంవత్సరంలో 99 ఎకరాలు ఇప్పటివరకు ఈ సంవత్సరం 246 ఎకరాలు సాగు చేయడం జరిగిందని, నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2 %చ% 3 టన్నుల దిగుబడి, ఏడవ (7) సంవత్సరం నుండి (10) పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. అనంతరం చలవాయి పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద హరిత హారం లో భాగంగా మంత్రి సీతక్క కలెక్టర్ తో కలిసి మొక్కలను నాటారు. మండల లోని నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి. సంజీవ రావు, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఏటూర్ నాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ స్టాఫ్హో సురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయిల్ ఫామ్ రైతులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.హో

# జూలై 23 న విద్యసంస్థల బంద్ ను విజయవంతం చేయండి

# వామపక్ష విద్యార్థి సంఘాలు



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జూలై 23 వ తేదీన తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయాలనీ పి డి ఎస్ యు జిల్లా కార్యాలయం మార్క్స్ భవన్ లో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ధాగం శ్రీకాంత్,ఏ ఐ ఎస్ బి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్,ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా కూడా నిర్వహించడం లేదన్నారు. ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులుస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపిందాన్నారు. ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇప్పటికైె ప్రభుత్వం స్పందించి. పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్న అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రన చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని,జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిఖిల్,ఏ ఐ ఎఫ్ డి ఎస్ పి.వెంకటేష్,ఏ ఐ ఎస్ బి జిల్లా నాయకులు సుమంత్,ఎస్ ఎఫ్ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల భవిష్యత్తుకు మాజీ సర్పంచ్ అండ



**కొత్తగూడ, నేటిధాత్రి:**

మహబూబాబాద్ జిల్లా: కొత్తగూడ మండల కేంద్రంలో మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ అంగన్వాడీ కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్న చిన్నారులను చూసి తన సొంత ఇంటిలోనే ఒక రూమ్ కేటాయించిన మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ అంగన్వాడి కేంద్ర నిర్మాణం పూర్తయ్యే వరకు ఎలాంటి కిరాయి లేకుండా ఉచితంగా ఇస్తానని సిడిపిఓ కు తెలిపారు అప్పటివరకు ఎలాంటి కిరాయి అవసరం లేదని ఆయన అన్నారు. ఈ సంఘటన తో ప్రజలు శబాష్ సర్పంచ్ సాబ్ అని కొనియాడారు..

# పెద్దమందడి మండల బిజెపి ఎంపీటీసీ అభ్యర్థుల ప్రచార ఇన్చార్జిగా బచ్చురాం నియామకం



**వనపర్తి నేటిదాత్రి**

వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండల మండలంలో బిజెపి 11 ఎంపిటిసి స్థానాలకు ప్రచార బాధ్యతలు ఇన్చార్జిగా వనపర్తి పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు బచ్చురాం నియామకం అయ్యారు ఈ ప్రచార బాధ్యతలు అప్పగించిన బిజెపి అధిష్టానానికి జిల్లా అధ్యక్షులు డి నారాయణ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ కు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో ప్రచార బాధ్యతలు అప్పగించినందుకు పెద్దమందడి మండలం వివిధ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సర్పంచులకు ఎంపిటిసి లకు జడ్పిటిసి లకు నిధులు కేటాయించడం కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు సన్న బియ్యం రోడ్లు రైతులకు సబ్సిడీ 2000 రూపాయలు ముద్ర ఇతర రుణాలు పేదలకు సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి బిజెపి ఎంపిటిసి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని బచ్చురాం చెప్పారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఏనుమాముల సిఐ సురేష్

- చర్చిలో చెప్పుల స్టాండు మీద పడి చిన్నారి మృతి



**నేటిధాత్రి, ఏనుమాముల**

నగరంలోని 14వ డివిజన్ సుందరయ్య నగర్ ప్రాంతానికి చెందిన వల్లెపు కళ్యాణి వయస్సు ఐదు సంవత్సరాలు వనభోజనాల కోసం, గురువారం కుటుంబ సమేతంగా వెల్లారు. పిండ్లిగుండ్ల వెనుకాల చర్చి ఉంటుంది,ఆ చర్చి లోపలకి వెళ్ళిన ఇద్దరు పాపలు చెప్పుల స్టాండ్ ను కదిలించడంతో, ఒక్కరి మీదపడి తలపై గాయాల పాలయింది తల్లిదండ్రులు అనూష లక్ష్మణ్ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లడంతో అమ్మాయి చాలా సీరియస్ గా ఉంది అని డాక్టర్లు చెప్పడంతో హైదరాబాద్ తరలిస్తున్న సమయంలో, మార్గమధ్యంలో శుక్రవారం ఉదయం పాప మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఏనుమాముల సీఐ జవ్వాజి సురేష్ వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వహించాలని, పాప మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.

# డ్రగ్స్కు దూరంగా ఉండాలి'



**జహీరాబాద్ నేటి ధాత్రి:**

సంగారెడ్డి జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో "మత్తు పదార్థాలు వాడరాదు-భవిష్యత్ పాడు చేసుకోరాదు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కారమంలో సీఐ శివలింగం పాల్గొని మాట్లాడుతూ.. యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని, జహీరాబాద్ను నిర్మించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు ఇవ్వాలనుకున్న రిజర్వేషను ఏజెన్సీలో ఇంప్లిమెంట్ చేయకూడదు

**కొత్తగూడ, నేటిధాత్రి**

శుక్రవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశం ఈ సమావేశానికి కార్యదర్శి దారం భరత్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాజేష్ గారు హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ప్రాంత ఆదివాసులకు కొన్ని ప్రత్యేకమైన చట్టాలను పొందుపరచడం జరిగింది అందులో 1/70 చట్టం ఆదివాసులకు ప్రధానమైనది ఐదవ షెడ్యూల్ భూభాగమైనటువంటి ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు ఇవ్వాలనుకున్న రిజర్వేషను ఏజెన్సీలో ఇంప్లిమెంట్ చేయకూడదు ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగానే చేయాలి ఎలాంటి రిజర్వేషన్లు ఇవ్వాలన్న 1/70 చట్టానికి అనుగుణంగా ఇవ్వాలి ఎందుకంటే ఐదవ షెడ్యూల్ ప్రాంతం పూర్తిగా ఆదివాసులకు వారి జీవనశైలికి అనుగుణంగా ప్రత్యేక చట్టాలను రాజ్యాంగంలోని పొందుపరచడం జరిగింది అలాంటి చట్టాలను కాపాడే విధంగానే రిజర్వేషన్లు అనేటివి అని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి రానున్న స్థానిక ఎలక్షన్లలో ఏజెన్సీలో ఉన్నటువంటి ఏజెన్సీ చట్టాల రిజర్వేషన్ ప్రకారం స్థానిక ఎలక్షన్లో ఆదివాసులకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తారు సీట్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తాటి సుధాకర్ జిల్లా అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్ పూనెం జనార్ధన్ జిల్లా కార్యదర్శి, ఆగబోయిన ప్రశాంత్ కొత్తగూడ మండల అధ్యక్షులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ బండ నారాయణ ఆదివాసి నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...



# రాబోయే పద్మశాలి ఎలక్షన్ లో నామినేషన్ ఫీజు పెంచడం బడా పెద్దల కుట్రపూరితమ్



- సిరిసిల్లలో మరో పద్మశాలి హడా హాక్ కమిటీ ఏర్పాటుకు దిశ
- సిరిసిల్ల పద్మశాలి సంఘం నేతలు

**సిరిసిల్ల టౌన్: (నేటిధాత్రి)**

సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని,సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎన్నికల్లో సభ్యుల మనోభావాలకు వ్యతిరేకంగా సంఘం బై లా కు వ్యతిరేకంగాతెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొందరు బడా పెద్ద మనుషులు వారి స్వార్థం కోసం సామాన్య సభ్యులు ఎన్నికలలో నిలబడకుండా చేయాలనే ఒక దురుద్దేశంతో నామినేషన్ల ఫీజు పెంచడం జరిగినది. ఈ వ్యతిరేక ధోరణి మార్చుకొమ్మనీ చూచించిన పెడచెవిన పెట్టి 'మాకు నచ్చిన విధంగానే ఎన్నికలకు పోదామని ఉద్దేశంతో ఫీజు తగ్గించడం కుదరదు" అని కరాకండిగా చెప్పడం వారి అహంకార ధోరణి వ్యక్తమౌతుంది కావున పట్టణంలోని పద్మశాలి సభ్యులు ఆలోచించి ఇప్పుడు ఉన్న సంఘం "పెద్దల " (శ్రీమంతుల) ఆలోచన బై లా కి విరుధంగా ఉండటం పద్మశాలి వర్గానికి అగాథం గా మారింది, పద్మశాలి కుల ఔన్నత్యాన్ని దెబ్బతీసింది, కుల బాంధవులను అవమానించడం గా పరిగణించబడు తోంది. సిరిసిల్ల పట్టణంలో మన మన ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని,ఐకమత్యాన్ని చాటే విధంగా మరొక సంఘం నిర్మితం కావలసిన అవసరం ఉందనీ భావించడం జరిగినది. కావున సంఘం ఏర్పాటు దిశగా నిర్ణయించడం జరిగినది దానికి అనుగుణంగా నిర్వహణ కొరకు ఆడహాక్ కమిటీని. ప్రకటించడం జరిగినది. ఈ ఆడహాక్ కమిటీ కన్వీనర్ గా కుసుమ విష్ణు ప్రసాద్,కో కన్వీనర్ గా,రిక్కమల్లె మనోజ్ కుమార్, సభ్యులు గా,చిమ్మని ప్రకాష్ కొండ ప్రతాప్ గుడ్ల విష్ణు,గుజ్జే శివరామ్ ఏలూరు చంద్రకాంత్ గాజర్ల సమ్మయ్య,రాపల్లి రమేష్, తడుక భాను వెంగళ రవి,వెంగళ వెంకటేశం, సంగీతం సత్యసాయిరాం(అడ్వైజర్) కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది.

# దూరవిద్య ద్వారా మెరుగైన భవిష్యత్తు

**జైపూర్, నేటిధాత్రి:**

జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల విద్యాధికారి బి.శ్రీనివాస్ ఓపెన్ స్కూల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దూరవిద్య ద్వారా చదువు మధ్యలో మానివేసిన విద్యార్థిని,విద్యార్థులు తమ చదువును కొనసాగించవచ్చని,తద్వారా తమ స్థాయిని పెంచుకొని ఉన్నత స్థానాలకు చేరుకొని మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలియజేశారు. విద్యార్థులకు ఈ విషయాన్ని తెలియజేసి వారి బంధువులకు, స్నేహితులకు తెలియజేయాలని,వారి భవిష్యత్తును బాగు చేసుకోవడానికి సహాయం చేయవలసిందిగా కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ పదవ తరగతి,ఇంటర్మీడియట్ రెండు కోర్సులలో జైపూర్ ప్రభుత్వ కళాశాలలో అవకాశం కలదని,ఈ సర్టిఫికెట్లతో పై చదువులు చదవడానికి,ఉద్యోగం చేసుకోవడానికి రెగ్యులర్ సర్టిఫికెట్లతో సమాన అర్హత కలదని తెలియజేశారు. ఈకార్యక్రమంలోఅసిస్టెంట్ కోఆర్డినేటర్ జంబోజు సత్తయ్య,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యువత చెడు మార్గాల్లో వెళ్లొద్దు

- ఎనుమాముల సిఐ జవ్వాజి సురేష్

**నేటిధాత్రి, ఏనుమాముల**

యువత చెడు మార్గంలోకి వెళ్లకూడదని, గంజాయి మత్తులో పడకుండా తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి తప్ప, చెడు పేరు తీసుకురావద్దని ఎనుమాముల సిఐ జవ్వాజి సురేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 14 డివిజన్ ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల అనుసారంగా, యువత గంజాయి, చెడు మార్గాలకు బానిసై తల్లిదండ్రుల మాటలు వినకుండా మత్తులో ఎలాంటి సంఘటన చేస్తున్నారో వారికె తెలుస్తలేదని తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపవద్దని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని శాంతి భద్రతలను ఉల్లంఘించకూడదని బహిరంగ ప్రదేశాలల్లో మద్యం సేవించరాదని అన్నారు. రాత్రి సమయంలో 10:30 దాటిన తర్వాత రోడ్లపై తిరగకూడదని అత్యవసరల నిమిత్తం 100.112. లకు ఫోన్ ద్వారా సమాచారం చేయాలని, ఎవరైనా అపరిచితులు కనబడినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.




# ఝరాసంగం నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ

**జహీరాబాద్ నేటిధాత్రి:**

జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలంనకు నూతనంగా విధుల్లో చేరిన మండల పరిషత్ అభివృద్ధి అధికారిని పి. మంజుల బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమె నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం నుండి బదిలీపై ఝరాసంగం మండలానికి వచ్చారు.





- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఏంపీగా గెలిపిస్తే మోసం చేసిండు
- కేసీఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు

## ఉమ్మడి ఏపీకన్నా..

# కేసీఆర్ హయంలోనే దోపిడీ

- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కేసీఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్

**కొల్లాపూర్, నేటిధాత్రి:**
తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు.
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన
పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ సమస్యకు

# పరిష్కారం..త్వరలోనే



**హైదరాబాద్, నేటిధాత్రి:** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యా క్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురా వడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శిం చారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. జడ్జ్‌మెంట్ ఇవ్వడానికి ఇద్దరు ముఖ్యమంత్రులను పిలవలేదని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ.. అధికారంలో లేనప్పుడు మరొక్క పాలసీ అవలంబిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

# బీసీ సీఎంను చేసే దమ్ముందా



**మెదక్, నేటిధాత్రి:**
బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ-లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోడీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

# కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

- దుబాయ్‌లో కేదార్‌నాథ్‌తో ఉన్న సంబంధం ఏమిటో
- నీటి పంపకాలపైచర్చ జరిగితే ఎందుకీ విమర్శలు
- కేటీఆర్ తీరుపై మండిపడ్డ ఏంపీ చామల

**హైదరాబాద్, నేటిధాత్రి:**
సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బకు కుదేలై మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత దోచుకుంటామని కలలుగన్న కేసీఆర్ కుటుంబం ఆలోచనలను ప్రజలు ముందే గ్రహించి.. వారిని ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చామల మాట్లాడారు.కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలింది. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిందెవరు? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముందని అన్నారు. గతంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారు. గతంలో జీవోలపై మంత్రులకే తెలియకుండా చేశారు. ఇప్పుడు రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నారు.
కేంద్ర జలశక్తి శాఖ ఇరురాష్ట్రాల సీఎంలను దిల్లీకి పిలిపించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే వారిని రప్పించినట్లు- ప్రెస్‌నోట్‌కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ బిఆర్ఎస్ నేతలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టారు. ఇలా చేయడం సరికాదని చామల పేర్కొన్నారు. ఈ మేరకు దుష్ప్రచారం చేయడాన్ని కేటీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేండ్లు అబద్ధాలు ఆడిన శిశు పాలుడు పామ్ హౌస్ లో పడుకుండు.. కేటీఆర్ రెండు వేసుకొని ఖమ్మం పోయినట్లు ఉండు అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరగా ఐదేండ్లు పూర్తి కావాలని కేటీఆర్ తహతహలాడుతుండని , రేవంత్ రెడ్డి లీకు వీరుడా.. గ్రీకు వీరుడా.. అనేది ఫామ్ హౌస్ కు పోయి మీ నాయనను అడుగు చెప్తడు అని ఆయన వ్యాఖ్యానించారు. వైట్ ఛాలెంజ్ చేసి వెంట్రుకలు, కిడ్నీ, లివర్ ఇస్తా అని ఇచ్చి ఉంటే ఈ డౌట్ వచ్చేది కాదని, కేదార్ తో హైలైట్ పబ్ పెట్టించింది ఎవరు అని అన్నారు. అంతేకాకుండా.. ప్రగతి భవన్ లో ఉండి ప్రగతి లేని పాలన చేశారని, కనీసం మంత్రులకు చెప్పకుండా జీవోలు విడుదల చేశారన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బనకచర్ల మీద చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పిండని కేటిఆర్ అంటుండని, రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల మీద చర్చ అని కేంద్ర జలశక్తి లేక విడుదల చేసిందన్నారు. మీ అయ్య లెక్క అపెక్స్ మీటింగ్ కు పోకుండా తప్పించుకోలేదని, వ్యాపారం కోసం దోచుకుందామని ఫోన్ ట్యాప్ చేసిండు అనుకున్నా అని, సొంత చెల్లె ఫోన్ కూడా ట్యాప్ చేసిన దుర్మార్గుడు కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పాస్ అయినా కాకున్నా బీసీలకు 42శాతం ఇస్తా అని చెప్పగలవా?దమ్ముందా కేటీఆర్ నీకు? అని ఆయన సవాల్ విసిరారు.


# విద్యార్థులకు, తల్లిదండ్రులు కీలక అలర్ట్

## తెలంగాణలో స్కూళ్లకు వరుసగా మూడు రోజులు సెలవులు..!!



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలోని విద్యార్థులకు, తల్లిదండ్రులు కీలక అలర్ట్.. రాష్ట్రంలో పాఠశాలలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. అది కూడా రేపటి నుంచి అనగా జులై 19 శనివారం నుంచే ఈ సెలవులు అమల్లోకి రానున్నాయి.
జులై 19 నుంచి జులై 21 వరకు 3 రోజులు సెలవులు రాబోతున్నాయి. మరి వరుసగ సెలవులు ఎందుకు రానున్నాయి అంటే.. జులై 19 శనివారం సాధారణంగా చాలా స్కూళ్లకు హాఫ్ డే వర్కింగ్.. అలానే ఫస్ట్ క్లాస్ లోపు పిల్లలకు శనివారం నాడు సెలవు. ఆతర్వాత జులై 20 ఆదివారం అన్ని స్కూళ్లకు సెలవు. ఇక జులై 21 సోమవారం కూడా తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు. ఎందుకంటే బోనాల పండుగ నేపథ్యంలో.. సర్కార్ జులై 21న విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది.
ప్రస్తుతం తెలంగాణలో బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి. గత ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా గుర్తించింది. దీంతో ప్రతి ఏటా బోనాల సందర్భంగా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నారు. అలానే ఈ ఏడాది జులై 21 సోమవారం నాడు బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించిది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2025 సెలవుల జాబితాలో బోనాను సెలవుగా ప్రకటించారు. ఈ లిస్ట్‌లో బోనాలు ఓ ఆప్షనల్ హాలీడే కాకుండా సాధారణ సెలవుగా ప్రకటించారు. అంటే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు (గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు) తప్పనిసరిగా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలంగాణలోని విద్యాసంస్థలన్నింటికి జులై 21 సోమవారం సెలవు. రేపటి నుంచి అనగా శనివారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవులు రావడం విద్యార్థులకు శుభవార్తే కానీ.. వారిని పట్టుకోవడం తల్లిదండ్రులకు పెద్ద పరీక్ష అని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే జులై 23న కూడా తెలంగాణలోని విద్యాసంస్థలకు సెలవు అని వార్తలు వస్తున్నాయి. అందుకు కారణం.. జులై 23 బుధవారం నాడు వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. కారణం.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఉద్యమబాట పట్టాయి. ప్రభుత్వ బడుల్లో, జూనియర్ కాలేజీల్లో శిక్షణా లోపాలు, టీచర్ల కొరత, మౌలిక సదుపాయాల కల్పన వంటి సమస్యల పరిష్కారం కోసం బంద్‌కు పిలుపునిచ్చారు. అలానే ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో జులై 23న కూడా విద్యాసంస్థలకు సెలవు ఉండే అవకాశం ఉందంటున్నారు.

# జిల్లా కలెక్టర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేతల వినతి



- వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.
- జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలను విజ్ఞప్తి.

హనుమకొండ జిల్లా నేటిధాత్రి:
వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి .వి. రాజు గౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ దృష్టికి వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20 ఏళ్ళు గా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్ని కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని ఇప్పటివరకు పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించి వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందజేయాలి. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలి. జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం గతంలో రెండు సొసైటీలకు కేటాయించిన భూమిని అన్యాక్రాంతం కాకుండా ఆర్డీవోలతో సమావేశం ఏర్పాటుచేసి కాపాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామెర వెంకటేష్, సంపత్ రెడ్డి, అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యనాథ ఆలయ నిర్మాణానికి సహకరించండి

## సమావేశంలో మాట్లాడుతున్న కిషన్ రెడ్డి



హనుమకొండ జిల్లా నేటిధాత్రి:
వైద్యనాథ స్వామి దేవాలయం నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు భూనేటి కిషన్ రెడ్డి కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ సమీపంలోని పల్లగుట్ట రోడ్డు వైద్యనాథ స్వామి దేవాలయం మహత్యం గురించి వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, దాసానంద, శివ కృష్ణ, రేవంత్, హరిలాల్, రమేష్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సమావేశానికి తరలి వెళ్లిన జమ్మికుంట నాయకులు



జమ్మికుంట , నేటిధాత్రి:
కరీంనగర్ జిల్లాలోని మున్నూరు కాపు సామాజిక బంధుత్వాన్ని మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యాచరణలపై చర్చించేందుకు శుక్రవారం కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో జిల్లా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని20 గ్రామాల మున్నూరు కాపు సంఘం నాయకులు కదలి వెళ్లారు. ఈ కార్యక్రమంలోమున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ పొనగంటి మల్లయ్య ,సింగిల్ విండో అధ్యక్షుడు పొన్నగంటి సంపత్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూషి శ్రీనివాస్ ,కౌన్సిలర్ పొనగంటి సారంగం, సాయిని రవి, పుప్పాల రాజారావు, జమ్మికుంట ,ఇల్లంద కుంట మండల అధ్యక్షులు తోట లక్ష్మణ్, రమేష్ నాయకులు ఆకుల రాజేందర్, పం తాటి రవిందర్, శెట్టి రాజమౌళి, ఎడ్ల రాజేందర్, చందా మహేందర్, ఏ బూషి ఓదెలు, మహిపాల్, క డా రి స్వామి,పొనగంటి రవిందర్, జెమినీ సురేష్,పొనగంటి సతీష్, నీరటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క కేసులోనూ ఆధారం చూపడంలేదు

- నేను లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..? సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్
- గుంపు మేస్త్రీ నోట్లో నుంచి కంపు తప్ప ఏమీ రాదు.. రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు
- ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తోందని బాధపడుతున్న ప్రజలు: కేటీఆర్
- రేవంత్ రెడ్డి కిట్టీ పార్టీ ఆంటీ లాగా వ్యవహరిస్తుండు..
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ మరోమారు విమర్శల

## లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్

**ఖమ్మం ,నేటిధాత్రి:**

ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నీకేం నొప్పిందని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

నేను అర్ధరాత్రి పోయి లోకేశ్‌ను కలిసానట. మేం ఏం జేసిన బాజాప్తా చేస్తాం. బేజాప్తా చేయాల్సిన కర్మ మాకు లేదు. అయినా నాకు తెల్వక అడుగుతా.. లోకేశ్ నీలాగా ఏమైనా అంతర్ రాష్ట్ర దొంగనా..? లోకేశ్ నీలాగా ఏమైనా సంచులు మోసినోడా..? లోకేశ్ నీలాగా ఏమైనా చదువు రానోడా..? కలవలేదు కానీ కలిస్తే తప్పేంటి..? అని రేవంత్‌ను కేటీఆర్ ప్రశ్నించారు.

పక్క రాష్ట్ర మంత్రి, యువకుడు. నాతో డెఫినెట్‌గా సత్సంబంధాలు ఉన్నాయి. మేం ఇద్దరం కూడా ఫ్రెండ్లీగా ఉంటాం. కలవలేదు కానీ కలిస్తే తప్పేంటి..? అయినా ఆయన మీ పెద్ద బాస్ చంద్రబాబు కొడుకే కదా..? నేనేమో గూండానా.. దావూద్ ఇబ్రహీమ్‌ను చీకట్లో కలిసినట్లు ఆ డైలాగులు ఏందిరా బాబు..? నేను అడిగింది ఏంది..? నేను చెప్పింది ఏంది%ఌ%? నేను ఏమైనా నీలాగా దొంగను కలిశానా..? నీలాగా నేను లోఫర్ రాజకీయాలు చేస్తున్నానా ఢిల్లీలో. చీకట్లో పోయి అమిత్ షా కాళ్లు పట్టుకుని, మోదీగారి పాదాలకు ప్రణమిల్లి చిల్లర రాజకీయం చేస్తున్నానా..? పక్క రాష్ట్రం మంత్రి యువకుడు నాకు తమ్ముడు లాంటోడు కలిస్తే కలుస్తా.. కానీ కలవలేదు. దానికేదో ఆయన గొప్ప విషయం కనిపెట్టినట్టు. పాలన గురించి తెలుసుకోవాలంటే మమ్మల్నే బీఆర్ఎస్‌నోళ్లను కలుస్తారు. దోపిడీ గురించి తెలుసుకోవాలంటే నిన్ను కలుస్తారు. ఆయన నన్ను కలిస్తే నీకేం నొప్పింది. నీకేం బాధ అయితాంది. ఈ చిల్లర మాటలతోనే ఎన్నిరోజులు టైం పాస్ చేస్తావ్. ఎన్ని రోజులు ప్రజలను ఆగం చేసే ప్రయత్నం చేస్తవ్ అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## గుంపు మేస్త్రీ నోట్లో నుంచి కంపు తప్ప ఏమీ రాదు.. రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

రాష్ట్రంలోని యువతకు విజ్ఞప్తి. మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి. పొరపాటున అలవాటు చేసుకోవద్దు. జీవితాలు నాశనం అవుతాయి. జీవితంలో సిగరెట్ తాగని వ్యక్తిని నేను. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోరుతున్నా. రేవంత్ రెడ్డి స్పీచ్‌లకు, వార్తలకు చిట్‌చాట్‌లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి. డ్రగ్స్ ప్రాణాలు ఎలా హరిస్తాయో కొన్ని నికృష్టపు మాటలు, డైలాగులు మీ ఆరోగ్యానికి కూడా హానికరం. కొంతమంది పెద్దలు చెబుతుంటారు. నక్క పీనుగులే పీక్కుతింటది. పంది బురదలోనే పొర్లాడుతుంది. పెంట పురుగు గొడ్ల చావిట్లోనే తిరుగుతుంది. అట్లాగే గుంపు మేస్త్రీ నోట్లో నుంచి కంపు తప్ప ఏమీ రాదు. నికృష్టపు మాటలు తప్ప ఏది రాదని తేలిపోయింది అని కేటీఆర్ విమర్శించారు.

ఒక రోజు డ్రగ్స్ అంటాడు. ఇంకో రోజు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ అంటాడు. కాదంటే కాళేశ్వరం లేదంటే కేసీఆర్ అంటాడు. 20 నెలల కాలంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నికృష్టుడి బతుకు కేసీఆర్ జపం చేయడం, డైవర్షన్ పాలిటిక్స్ తప్ప, హెడ్ లైన్, డెడ్‌లైన్ మేనేజ్‌మెంట్ తప్ప ఈ రాష్ట్రంలో ఏ వర్గానికి ఏం చేశారు అని అడుగుతున్నాం. అందుకే పెద్దలు చెబుతారు పంది ఎంత బలిసినా నంది కాదు. నువ్వు ముఖ్యమంత్రి కావొచ్చు.. ఇంకో మూడేండ్లు ఉండొచ్చు.. మురిపెంగా డబ్బుల మూటలు దోచుకుంటుండొచ్చు కానీ ఎన్నటికీ నీ బతుకు పెంట పురుగు బతుకే తప్ప.. ఎన్నటికీ కేసీఆర్ స్థాయి గానీ, సీఎంకు ఉండే గౌరవం కాని రాదు అని స్పష్టం చేశారు.

జయ్ భాస్కర్ రెడ్డి, ఎన్టీఆర్, రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు, రోశయ్య, కేసీఆర్ సీఎంలు అయ్యాక ఆ పదవికి హుందాతనం తీసుకువచ్చారు. వీరంతా హుందాగా వ్యవహరించారు. మీరు నికృష్టంగా వ్యవహరిస్తున్నారు. మీపాలనను దేశం మొత్తం గమనిస్తుంది. రెండేండ్లు అవుతుంది సీఎం అయి. వీసమెత్తు లాభం పొందిన మనిషిని, వర్గాన్ని చూపిస్తావా..? కానీ నీవల్ల లాభపడింది.. మాత్రం చిల్లర గాసిప్ వెబ్‌సైట్లు, యూట్యూబ్ చానెల్స్, చిల్లర థంబ్ నెయిల్స్ పెట్టే కొంతమందికి కుప్పలుగా ఆదాయం వస్తున్నమాట వాస్తవం. మీడియా ముసుగులో దరిద్రాన్ని వండే దగుల్బాజీలకు ఆదాయం వచ్చింది. రాష్ట్ర ప్రజలకు దమ్మిడి లాభం నీ వల్ల లేదు. ఇష్టమొచ్చినట్లు చిట్ చాట్ పేరిట మాట్లాడుతూ టీఆర్పీ చేస్తున్నావ్. టన్నుల కొద్ది కేసులు పెట్టావు.. కానీ గుండు పిన్నంత ఆధారం దొరకలేదు. చేతిలో పవర్ ఉంది.. నువ్వే సీఎం, హోం మంత్రి, వేల మంది పోలీసులు ఉన్నారు. ఏం తప్పు చూపించావు.. ఏం పీకినావ్.. పీకులు తప్ప నీవు పీకింది ఏంది..? మేం ఏం తప్పు చేయలేదు. అందుకే ధైర్యంగా మాట్లాడుతున్నాం. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్ష పెట్టు అని చెప్పిన మొట్టమొదటి రాజకీయ నాయకుడిని. ఓటుకు నోటు కేసులో డబ్బుల బ్యాగ్‌తో దొరికిపోయి సీసీ కెమెరాలో దొరికిపోయిన చిల్లర దొంగవి. సీఎం అయ్యాక కూడా నీ బుద్ధి మారలేదు. చిట్ చాట్‌ల పేరిట చీకటి బాగోతం నడుపుతున్నావు. ముఖ్యమంత్రివి అయినావు.. పారిపోయిన పనికిమాలిన సన్నాసి నీవు. చిట్ చాట్‌ల పేరిట డ్రామాలు ఆడుతున్నావు. చర్చ ఎక్కడ పెట్టిన వస్తా. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చ పెట్టు. సవాల్ చేసి రాకుండా పారిపోయిన పిరికి పందవు నువ్వు అని సీఎంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నా.. మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడు. ఎప్పుడు బట్టలు చింపుకుని రోడ్ల మీద పరిగెడుతాడో తెలియదు. మేం కంగారు పడుతున్నాం. డాక్టర్లకు చూపించండి. వాటాల సంగతి తర్వాత చూసుకోవచ్చు. పిచ్చోడు అయిపోయి రోడ్ల మీద తిరిగేలా ఉన్నాడు. ఆ దరిద్రం రాష్ట్ర ప్రజలు చూడక ముందే హాస్పిటల్‌కు చూపించాలని కోరుతున్నా అని కేటీఆర్ సూచించారు.

## ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తోందని బాధపడుతున్న ప్రజలు: కేటీఆర్

కేసీఆర్ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) అన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతులకు బోగస్ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు. రూ.4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి వయోవృద్ధులను, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. ఖమ్మం పర్యటనలో భాగంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తున్నదని ప్రజలు బాధపడుతున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు.

## రేవంత్ రెడ్డి కిట్టీ పార్టీ ఆంటీ లాగా వ్యవహరిస్తుండు.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లాగా కాకుండా కిట్టీ పార్టీ ఆంటీ లాగా వ్యవహరిస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆధారాలు బయటపెట్టే దమ్ము లేక.. చీకట్లో చిట్‌చాట్‌ల పేరిట ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు సోషల్ మీడియా రూమర్స్ అడిక్షన్స్ కూడా రేవంత్ రెడ్డికి పట్టుకున్నాయి. ఓ పిచ్చోడిలా మాట్లాడుతున్నాడు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో డబ్బున్న మహిళలు మధ్యాహ్నం కిట్టి పార్టీలు చేసుకుంటుంటారు. రేవంత్ రెడ్డి కూడా కిట్టి పార్టీ ఆంటీలాగా వ్యవహరిస్తున్నాడు. ఎవడో ఎక్కడో చెప్పింది విని అదే నిజమనుకుని భ్రమించి, మళ్లీ ఓ పది మందిని పోగేసుకుని చిట్ చాట్‌ల పేరిట చిల్లర మాటలు మాట్లాడే నికృష్టుడు రేవంత్ రెడ్డి. దమ్ముంటే మగాడివి అయితే బయటకు వచ్చి ఆధారం బయటపెట్టు. నువ్వే సీఎం, నువ్వే హోం మంత్రి. ఒక దొంగలాగా చీకట్లో కూర్చొని పనికిమాలిన మాటలు మాట్లాడుతూ టైం పాస్ చేయకు అని కేటీఆర్ హెచ్చరించారు.

శవాల మీద పేలాలు ఏరుకోవడం ఏందయ్యా..? నాకర్థం కాదు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే దాన్ని నాకు అంటగట్టడం ఏంది నీ బొందా..? ఏమన్నా జ్ఞానం ఉందా నీకు అసలు..? రాష్ట్ర ముఖ్యమంత్రివా..? శవాల మీద పేలాలు ఏరుకునే దౌర్భాగ్యుడివా..? దమ్ముంటే ఆధారం బయటపెట్టు.. ఏ టెస్టు చేస్తావో చేయ్. లేదంటే ఈ కిట్టి పార్టీ ఆంటీ లాగా వాళ్ల చెవి కొరికి, వీళ్ల చెవి కొరికి హెడ్ లైన్ మేనేజ్‌మెంట్ చేసి, మీడియానే మేనేజ్ చేసి ఎక్కువ రోజులు బతకలేవు అని కేటీఆర్ సూచించారు.

నా మీద ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే గతంలో నేను రేవంత్ రెడ్డి మీద కోర్టుకు పోయాను. కోర్టు ఏం చెప్పిందంటే చెత్త మాట్లాడితే చెప్పు తీసుకొని కొడుతాం అని చెప్పి ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దాన్ని పట్టుకుని రేవంత్ రెడ్డి స్టే అంటాడు. ఈ మూరు?డికి ఇంజక్షన్ ఆర్డర్, స్టేకు తేడా తెలియదు. నువ్వు ముఖ్యమంత్రివి.. థర్డ్ రేట్ చిల్లరగాడిలా మాట్లాడకు అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు..

## నీ మనువడి మీద ఒట్టేసి చెప్పు..ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదా..? రేవంత్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న

తన సీఎం సీటుకు ఎసరు పెడుతారనే భయంతో ముగ్గురు మంత్రుల ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాప్ చేయిస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదాని నీ మనువడి మీద ఒట్టేసి చెప్పే ధైర్యం ఉందా..? అని కేటీఆర్ నిలదీశారు. దమ్ముంటే, మగాడివి అయితే చెప్పు. నీ సీటుకు ఎవడు ఎసరు పెడుతాడో అని చెప్పి ఇవాళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అదే విధంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్లు నువ్వు ట్యాప్ చేయడం లేదా..? బయటకొచ్చి నేను వీళ్ల ఫోన్లు ట్యాప్ చేయట్లేదని నీ మనువడి మీద ఒట్టేసి చెప్తావా..? అని రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలో వేలాది మంది ఫోన్లు ట్యాప్ చేస్తున్న మాట వాస్తవం కాదా..? లై డిటెక్టర్ ముందు కూర్చుని చెప్తావా..? మగాడివి అయితే రా. దమ్ముంటే బయటకొచ్చి ఒట్టేసి చెప్పు. చేసేది గలీజ్ పనులు.. మీదికెళ్లి పెద్ద పెద్ద మాటలు. ఓ గల్లీ రౌడీలాగా ఢిల్లీకి పోయి సిల్లీ మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రికి ఒక్కటే చెప్తున్నా.. ఇప్పటికి 50 సార్లు ఢిల్లీకి పోయావు.. 50 పైసలు అయినా వచ్చాయా..? ఢిల్లీకి పోవడం చీకట్లో మోదీ, అమిత్ షా కాళ్లు పట్టుకోవడం. రాహుల్ గాంధీ ఏమో నిన్ను దేకట్లేదు. అపాయింట్‌మెంట్ ఇస్తలేడు అని కేటీఆర్ పేర్కొన్నారు. నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు. మళ్లీ నన్ను అంటడు పారిపోయానని. కానీ పారిపోయి ఢిల్లీలో దాక్కున్నది నువ్వు. సొంత ఛాలెంజ్‌ను కూడా స్వీకరించలేదు నువ్వు. ఎప్పుడంటే ఎప్పుడు.. ఎక్కడంటే ఎక్కడ చర్చకు రెడీ. హామీలు అమలు చేయలేవు.. ఆ దమ్ము లేదు. పనికిమాలిన వితండవాదాన్ని ప్రజలు పట్టించుకోకండి. నికృష్ట రాజకీయాన్ని తప్పకుండా నిలదీయాలి. రానున్న రోజుల్లో గల్లా పట్టి అడగాలి అని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ



- గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో...
- గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం
- ఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సూచనలు

**అమరావతి , నేటిధాత్రి:**

గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు.. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు-చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. విద్యుత్ సంస్కరణలు దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.. సంస్కరణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పోయాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు.. మన ప్రధాని కూడా 500 గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. మీ అందరికి బెస్ట్ ప్లేస్ ఏపీలో ఉంది.. కాబట్టి మీరు అందరు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.

# వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం



- పెండిగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన
- ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే
- తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నేటిధాత్రి:**

రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్నిఅనవసరంగా తెరపైకి తీసుకొచ్చారని దుయ్యబట్టారు. వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై చర్చించడం శుభ పరిణామమని అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగాణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిందని.. ఇప్పుడు సెంటిమెంట్లు- లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్‌ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టు-కుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టు-కుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు-అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టు-కోవాలని నారాయణ సూచనలు చేశారు.

# ఎందుకు నిర్లక్ష్యం



**జనగామ , నేటిధాత్రి:**

దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని ఇవాళ(శుక్రవారం) ప్రారంభించారు ఎర్రబెల్లి దయాకర్‌రావు.

పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి ఎర్రబెల్లి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని చెప్పుకొచ్చారు ఎర్రబెల్లి దయాకర్‌రావు. కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల



నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

## మూడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**

నగరంలో భారీ వర్షం కురుస్తోంది. ఇలాంటి వేళ నగరవాసులకు హైడ్రా హెచ్చరికలు జారీచేసింది. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దంటూ సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించింది. ఇక, హైదరాబాద్‌లో మరో గంటపాటు భారీ వర్షం పడే అవకాశం ఉంది. షేక్ పేట్, ఖాజాగూడ, రాయదుర్గం, గచ్చిబౌలిలో భారీ వర్షం కారణంగా జనం అవస్థలు పడుతున్నారు. కొండాపూర్, హఫీజ్ పేట్, మాదాపూర్, మియాపూర్ లో భారీ వర్షం పడింది. రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైమ్ కావడంతో ఫుల్ ట్రాఫిక్ కనిపిస్తోంది. రాయదుర్గం, షేక్ పేట్ మార్గంలో 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఐటీ కారిడార్ ఉంది. కొన్ని రోడ్లు నాలాలను తలపిస్తున్నాయి. రాయదుర్గం, బయోడైవర్సిటీ, ఐకియా జంక్షన్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గచ్చిబౌలి పిజేఆర్ ఫ్లైఓవర్ పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఏఎంబీ మాల్ ముందు వర్షపు నీరు భారీగా నిలిచిపోయింది. హఫీజ్ పేట్, ఆల్విన్ కాలనీ, చందానగర్ మార్గంలో ఫుల్ ట్రాఫిక్ ఉంది. హైటెక్ సిటీ, కెపిహెచ్‌బీ మార్గంలో భారీగా ట్రాఫిక్ ఉంది. ఐటీ కారిడార్ రోడ్లు స్విమ్మింగ్ పూల్స్ ను తలపిస్తున్నాయి. టోలిచౌకి, మెహదీపట్నం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కిలోమీటరు ప్రయాణానికి గంటకు పైగా సమయం పడుతోంది. టోలిచౌకి నానల్ నగర్ జంక్షన్ వద్ద నాలా పొంగిపొర్లుతోంది. వరద ప్రవాహానికి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గ్రేటర్ లో 7.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

మరో రెండు గంటలపాటు నగరవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని సమాచారం అందుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. అటు, సంగారెడ్డి జిల్లాలోనూ పలు చోట్ల భారీ వర్షం కురుస్తోంది. సంగారెడ్డి, పఠాన్ చెరు, ఆర్సీ పురం, జిన్నారం, సదాశివపేట మండలంలో భారీగా వర్షం కురుస్తోంది.

# పరిష్కరించాలని చూస్తే.. తప్పుపడతారా



- బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు
- 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో బీఆర్ఎస్, కాంగ్రెస్
- 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా?
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారు
- జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి: బండి సంజయ్

**జనగామ, నేటిధాత్రి:**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానం వస్తోందని ఆరోపించారు.

ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా?. ఇందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా?' అంటూ సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సర్పంచ్‌లు, ఎంపీటీసీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లైందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు.

మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# భేతాళ కథల్లా బీఆర్ఎస్ అవినీతి!

డెస్క్,నేటిధాత్రి:
కాళేశ్వరంపై కట్టుకథలు…ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు…కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు…ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్ధతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి.
పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి…రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే…విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు.
అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో





ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచారణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ.. వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గింఉకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.



# హామీల అమలుతో రేవంత్ సత్తా

●పథకాలను గట్టెక్కించే యత్నం ●సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం

హైదరాబాద్ , నేటిధాత్రి:
ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్ధతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది.

# నిమిషప్రియ కేసులో యెమెన్‌కు వెళతాం

–అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర –కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన

న్యూఢిల్లీ , నేటిధాత్రి:
యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది అత్యంత సున్నితమైన వ్యవహారమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. తమవంతుగా ఉరిశిక్షను తప్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటు–న్నట్లు– తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలు చేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. మరణించిన వ్యక్తి సోదరుడు ఈ విషయంలో శిక్ష అమలు కావాలని గట్టిగా కోరుకుంటున్నాడు. బ్లడ్‌మనీని అంగీకరించబోమని ఖరాఖండిగా చెప్పాడు. దీంతో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త అవసరం

ఏలూరు, నేటిధాత్రి:
సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధాన్ని నివారించకపోతే ప్రజలు వ్యాధులబారిన పడాల్సి వస్తుందన్నారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్‌డీలు గ్రామాల్లో పారిశుద్ధ్యంపై తగిన దృష్టి సారించాలన్నారు. అలాగే పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రైన్ల నిర్వహణపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడానికి పంచాయతీ అధికారులే కారణమన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖాధికారులు గుత్తేదారులతో పనులను చేయించాలన్నారు. ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి ఏ పనులు పెండింగులో ఉన్నాయో తెలియజేస్తే పైఅధికారులతో తాను మాట్లాడి అనుమతులు మంజూరు చేయిస్తానని చెప్పారు.



# పెన్షన్ పెంచాలి

## హాలో విహెచ్పీఎస్ చలో బోనగిరి



●ఈనెల 22న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

●వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయలు వృద్ధులు వితంతువులకు 2000 నుండి 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి

●ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ

●విహెచ్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జ్ గడ్డం కాశీం

యాదాద్రి భువనగిరి జిల్లా ,నేటిధాత్రి:
నియోజకవర్గం బీబీనగర్ మండల కేంద్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విహెచ్పీఎస్ ఎంఆర్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి విహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లాలయ్య అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ మరియు విహెచ్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జ్ గడ్డం కాసిం లు హాజరై మాట్లాడుతూ ఈనెల 22వ తారీకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భువనగిరి జిల్లా కేంద్రానికి రాబోతున్నారు కావున జిల్లాలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో విహెచ్పీఎస్ ఆసరా పెన్షన్ హక్కుల పోరాట సమితి నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహారావు వి వి హెచ్ పి ఎస్ ఆవిర్భావ అధ్యక్షులు గిద్దె రాజేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటుకల దేవేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ బీబీనగర్ మండల శాఖ అధ్యక్షులు నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు శంకరన్న మాదిగ విహెచ్పీఎస్ నాయకులు రమేష్ యాదగిరి సత్యం రాజు తదితరులు పాల్గొన్నారు

# ఈడి దూకుడు

●ఛత్తీస్‌ఘడ్ మద్యం కుంభకోణం కేసు
●మాజీ సీఎం బఘేల్ నివాసంలో ఈడి సోదాలు
●సీఎం తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్



రాయ్‌పుర్, నేటిధాత్రి:
ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఈడి దూకుడు పెంచింది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ గట్టి షాకిచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈడీ శుక్రవారం అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. అనంతరం చైతన్యను కస్టడీలోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణం తో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ.. మద్యం సిండికేట్‌కు రూ.రెండు వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ.. శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఈ ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో మాజీ సీఎం నివాసంలో సోదాలు చేపట్టారు. అయితే, ఈ సమయంలో చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఆయనను అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు.
శుక్రవారం ఉదయం నుంచి బఘేల్ నివాసం వద్ద పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది మోహరించారు. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా.. పుట్టిన రోజు నాడే చైతన్యను ఈడీ అధికారులు అరెస్టు చేయడం గమనార్హం. దీనిపై ఆయన తండ్రి భూపేశ్ స్పందించారు. 'రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు నేడు చివరి రోజు. అదానీ సంస్థ కోసం చెట్లు– కూలుస్తున్న అంశాన్ని మేం లేవనెత్తాం. వెంటనే మా ఇంటికి ఈడీని పంపించారు. నా కుమారుడి పుట్టిన రోజున మంచి బహుమతి ఇచ్చారని మాజీ సీఎం మండిపడ్డారు.

# కౌలు రైతులపై వివక్ష


## హక్కుల కోసం రైతుల ఆందోళన



ఏలూరు, నేటిధాత్రి:
వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16 లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20 లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికా దని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

## రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ– ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు– సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు– నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

# కివి పండును తప్పనిసరిగా తినాల్సిందే..!



వర్షాకాలం అనేక రకాల రోగాలకు కారణమవుతుంది. ఈ సీజన్‌లో జాగ్రత్తగా లేకపోతే అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం ఈ సీజన్‌లో కామన్‌గా వస్తూనే ఉంటాయి. ఇక దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లు తాగినా టైఫాయిడ్ వస్తుంది. సాధారణంగా చిన్నారులు లేదా పెద్దలు ఎవరికైనా సరే వర్షాకాలంలోనే ఎక్కువగా రోగాలు వస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో రోగాల నుంచి రక్షణ పొందేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శుభ్రమైన ఆహారాన్నే తినాలి. తినే ముందు కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలి. అలాగే దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి. ఇక ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే కివీ వంటి పండ్లను తినాలి. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

### సీజనల్ వ్యాధులకు చెక్..

వర్షాకాలంలో మనకు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇవి రాకుండా ఉండాలన్నా, వచ్చిన రోగాలు త్వరగా తగ్గాలన్నా మనకు రోగ నిరోధఖ శక్తి ఎక్కువగా ఉండాలి. కివీ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్ల కన్నా కివి పండ్లలోనే విటమిన్ సి మనకు అధికంగా లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్ ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. రోజూ కివీ పండ్లను తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. ఇక వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, కడుపు ఉబ్బరం, ఫుడ్ పాయిజనింగ్ ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఉన్నవారు కివి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. కివి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో ఆహారం లేదా మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

### డెంగీ నుంచి త్వరగా రికవరీ..

డెంగీ జ్వరం వచ్చిన వారు కివి పండ్లను తింటుంటే త్వరగా కోలుకుంటారు. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుందన్న విషయం తెలిసిందే. అయితే కివి పండ్లను తింటుంటే తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ప్లేట్‌లెట్స్ తయారు అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్ వల్ల రక్తం తయారవడం మాత్రమే కాదు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పెరుగుతుంది. కివి పండ్లలో ఉండే ఫోలేట్ ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తుంది. దీంతో ప్లేట్‌లెట్లు వృద్ధి చెందుతాయి. డెంగీ నుంచి త్వరగా కోలుకుంటారు. కివి పండ్లను యాంటీ ఆక్సిడెంట్లకు నిలయంగా చెప్పవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే వర్షాకాలం సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గిపోతాయి.

### చర్మ సంరక్షణకు..

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉంటుంది. దీని వల్ల అనేక రకాల చర్మ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ కివి పండ్లను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తొలగిపోతాయి. కివి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా వాడుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా కివి పండ్లను వర్షాకాలంలో తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# కుంకుమ పువ్వు కేవలం గర్భిణీలకే కాదు..
# అందరికీ ఎంతో మేలు చేస్తుంది..!



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగాలని మన పెద్దలు చెబుతుంటారు. వైద్యులు కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటారు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని వైద్యులు చెబుతుంటారు. అయితే కుంకుమ పువ్వు అనగానే కేవలం గర్భిణీలు మాత్రమే దీన్ని తీసుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వాస్తవానికి కుంకుమ పువ్వును అందరూ తీసుకోవచ్చు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కుంకుమ పువ్వు రెక్కలు 2 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగవచ్చు. ఇలా కుంకుమ పువ్వుతో తయారు చేసే టీని తాగుతుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### మానసిక సమస్యలకు..

కుంకుమ పువ్వు టీని సేవించడం వల్ల మన మెదడులో న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. డోపమైన్, సెరొటోనిన్‌లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. వీటిని మూడ్‌ను నియంత్రించే సమ్మేళనాలుగా చెబుతుంటారు. అందువల్ల కుంకుమ పువ్వుతో తయారు చేసే టీ ని తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. కుంకుమ పువ్వులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా క్రోసిన్, క్రోసెటిన్, సఫ్రనాల్, కాంప్‌ఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధుల వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ టీని సేవిస్తుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా పెద్దపేగు, బ్రెస్ట్, లంగ్, ప్రోస్టేట్, బోన్ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. కుంకుమ పువ్వు టీని రోజూ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కుంకుమ పువ్వుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా అడ్డుకోవచ్చు.

### మహిళల సమస్యలకు..

మహిళలకు నెలసరి సమయంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటి వారు కుంకుమ పువ్వు టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంతి. దీంతో వారికి ఉండే చిరాకు, తలనొప్పి, ఆహారంపై యావ, నొప్పులు వంటి సమస్యలు తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కుంకుమ పువ్వు టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కుంకుమ పువ్వు టీని తప్పకుండా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపుపు పెంచుతాయి. కళ్ల సమస్యలు ఉన్నవారు కుంకుమ పువ్వు టీని తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా కుంకుమ పువ్వుతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# దానిమ్మ పండ్లను తినడం మరిచిపోకండి..



## ఎన్నో లాభాలను పొందవచ్చు..!

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. దానిమ్మ పండ్లను తినేందుకు చాలా మంది ఇష్టం చూపిస్తుంటారు. ఈ పండ్లతో జ్యూస్ తయారు చేసి కూడా తాగుతుంటారు. దానిమ్మ పండ్లను ఈ సీజన్‌లో రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు దానిమ్మ గింజలను తింటే సుమారుగా 144 క్యాలరీల శక్తి లభిస్తుంది. 32 గ్రాముల పిండి పదార్థాలు, 7 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్లు, 2 గ్రాముల కొవ్వు, అధిక మోతాదులో విటమిన్ సి, కె, బి9, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, మెగ్నిషియం వంటి పోషకాలు లభిస్తాయి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటని చెప్పవచ్చు. ఈ పండ్లలో ప్యూనికాలాజిన్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే ఈ పండ్లు ఎరుపు రంగులో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీని వల్ల వయస్సు వెనక్కి మళ్లుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్‌ను తాగితే ఇంకా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

### గుండె ఆరోగ్యానికి..

దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఎంతటి వాపులను అయినా సరే ఈ పండ్లు తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ (ఐబీడీ) సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మెటబాలిక్ వ్యాధుల నుంచి సైతం బయట పడవచ్చు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్తగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

### క్యాన్సర్ రాదు..

దానిమ్మ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం దానిమ్మ పండ్లను రోజూ తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం మేలు జరుగుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా చిన్నారులకు ఈ పండ్లను తినిపిస్తే వారి తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లను తింటుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్లను పెంచడంలోనూ దానిమ్మ ఎంతగానో సహాయం చేస్తుంది. కనుక ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి. లేదంటే అనేక లాభాలను కోల్పోతారు.

# డార్క్ చాకొలెట్లను తరచూ తింటే
# ఇన్ని లాభాలు కలుగుతాయా..



చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లు ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### డయాబెటిస్ నియంత్రణకు..

డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.

### మెదడు యాక్టివ్‌నెస్ కోసం..

డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.
ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్‌ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే
# టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..
మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.









చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# జన సునామి!

# జనం..జనం..జగన్ ప్రభంజనం







- ఏడాదిలోనే కూటమికి ముచ్చెమటలు
- రెచ్చగొట్టి మరీ జగన్‌ను బైటకు రప్పించిన కూటమి
- పరదాల చాటు బతుకని నిందించిన కూటమి
- జగన్ బైటకు వస్తే భరించలేకపోతున్న తెలుగు దేశం
- పరామర్శలకే ఇంత జనం వస్తే పోరాటాలకు ఎంత మంది వస్తారో!
- సభలు పెడితే ఎలా వుంటుందో!
- ఊహలకందని కలలు పట్టపగలు చూపిస్తున్న జగన్
- కూటమికి నిద్ర లేని రాత్రులే అంటున్న జగన్
- అదేం జనం..ఎందుకంత ప్రజాభిమానం
- జగనంటే ఎందుకంత మమకారం
- జగన్‌ను చూడడానికి ఎగబడుతున్న జనం
- ఎటు చూసినా ఇసుకేస్తే రాలనంత జనం
- కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్న యంత్రాంగం
- జగన్ బయటకొస్తున్నాడంటే చాలు..ఊర్లన్నీ జనసంద్రం
- చెక్ పోస్టులు ఎన్ని పెట్టినా తోసుకొస్తున్న జనం
- కాలి నడకన కదులుతున్న జనం
- పొలాలు, తోటలను దాటు కుంటూ వస్తున్న అభిమానం
- జనాగ్రహానికి, జగన్ అభిమానం తోడైంది
- జగన్‌కు జనం బ్రహ్మ రథం పడుతోంది

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఏం జనం..ఏం జనం..ఉప్పెనలా వస్తున్నారు. వెల్లువను తలపిస్తున్నారు. ఉరలెత్తుకుంటూ వస్తున్నారు. నిర్భంధాలను ఛేధించుకుంటూ వస్తున్నారు. తమ అభిమాన నాయకుడు జగన్ చూసేందుకు లక్షల మంది ఎగబడుతున్నారు. ఇలా గతంలో ఏ నాయకుడి కోసం జనం వచ్చింది లేదు. ఎంతటి విపత్కరమైన పరిస్థితులనైనా ఎదుర్కొంటామని ముందుకు రాలేదు. ఇదేం అభిమానం. ఒక నాయకుడి మీద ప్రజలు ఇంతగా మమకారం పెంచుకునే రోజులు ఇంకా వున్నాయా? నిజంగానే అది జనమేనా...పూల వనమా? అన్నట్లు జెండాలు పట్టకొని జనం వస్తుంటే పూల వనాలు నడుచుకుంటూ వస్తున్నట్లున్నాయి. శవమెత్తిని జన తాండవం కనిపిస్తోంది. జనమంతా ఒక్కసారిగా రోడ్ల మీదకు వచ్చి తండోప తండాలుగా కదులుతుంటే జన జాతరను తలపిస్తోంది. జగన్‌ను దీవించేందుకు ప్రతి ఇంటి నుంచి ఒకరు వచ్చినట్లు కనిపిస్తోంది. ఇదేం.జనం..ఇదేం అభిమానం.. అదేం మమకారం..ఇంతలా జగన్ కోసం జనం ఎందుకు పరిపతిస్తున్నారు. జగన్‌ను చూసి ఎందుకు మురిసిపెతున్నారు. ఒక్కసారి జగన్‌ను చూస్తే చాలని ఎందుకనుకుంటున్నారు. జగన్ కొత్తగా వచ్చిన నాయకుడు కాదు. ఈ సారే జనం ముందుకు రావడం లేదు. 2010 నుంచి జనంలోనే వుంటున్నాడు. దివంగత వైఎస్ మరణించిన తర్వాత ఆయన ఇంటిలో వున్నది తక్కువ. జనంలో వున్నదే ఎక్కువ. ఓదార్పు యాత్రపేరుతో ఊరూరు జగన్ తిరిగాడు. తర్వాత జరిగిన ఎన్నికల సమయాల్లోనూ వస్తున్నాడు. 2017లో పాదయాత్ర చేపట్టారు. ఊరూ వాడ, రాష్ట్ర మంతా తిరిగారు. జనం ముందుకు వచ్చి, ప్రజలకు భరోసా కల్పించారు. 2019 ఎన్నికల్లో బ్రహ్మండమైన మెజార్టీతో గెలిచారు. కాని 2024 ఎన్నికల్లో ఊహించని విధంగా పరాజయం పాలయ్యారు. ఎన్నికల ముందు జరిగిన ఎన్నికల సభలకు జనం లక్షలాదిగా హజరయ్యారు. జగన్ ఎన్నికల సభలన్నీ విజయవంతమయ్యాయి. కాని జగన్ ఓడిపోయారు. ఏపిలో ప్రభుత్వం మారి సరిగ్గా ఏడాది పూర్తవుతోంది. ఇప్పుడు జగన్ ప్రజల కోసం అడుగు పెడుతున్నారు. అంతే జనం తండోపతండాలుగా ఆయన కోసం వస్తున్నారు. ఆయనతో కలిసి సాగుతున్నారు. జగన్ చూడాలిన ఉవ్విల్లూరుతున్నారు. అది ఎలా వుందంటే జనం, జనం ప్రభంజనం అన్నట్లు వుంది. జగనంటే జనానికి ఎందికింత అభిమానం అనే ప్రశ్న అందరిలో ఉత్పన్నమయ్యేలా వుంది. జగన్‌ను చూడడానికి ఇంతగా ఎతబడడానికి కారణం కూడా ఎవరికీ బోధపడడడం లేదు. సహజంగా ఓటమి పాలైన పార్టీ నాయకులు ఏడాది కాలంలో జనంలోకి వస్తే ఇంతటి ప్రజాదరణ ఏ నాయకుడికి దక్కలేదు. దేశంలో ఏ నాయకుడు కోసం ఇలా జనం ఎగబడి రాలేదు. నిజానికి అవి సభలు కాదు. ర్యాలీలు కాదు. కేవలం ఓదార్పులు. రైతుల కోసం, చనిపోయిన పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించడానికి జగన్ వెళ్తుంటేనే ఇంతలా జనం ఊర్లకు ఊర్లు దాటి, ఎంత దూరమైన వాస్తున్నారంటే సామాన్యమైన విషయం కాదు. అంతే కాదు పోలీసుల నిర్భంధాలను చేదించుకుంటూ వాగులు, వంకలు దాటుకుంటూ, కొండలు ఎక్కి దిగితూ వస్తున్నారంటే మామూలు విషయం కాదు. రోడ్లపై జగన్‌ను చూసేందుకు వెళ్లే జనాన్ని కట్టడి చేస్తున్నారని తెలిసి, పొలాల గట్లపైన, తోటల మధ్య నుంచి వెళ్తున్నారు. జగన్‌కు జై కొడుతున్నారు. ఇలా వస్తున్న జనాన్ని చూసియంత్రాంగం కూడా చేతులెత్తేయక తప్పడం లేదు. జగన్ బైటకొస్తే ఊర్లన్నీ జనసంద్రాలౌతున్నాయి. పల్లెల్లో ఎక్కడ చూసినా జన నినాదమే వినిపిస్తోంది. పుట్టల్లో నుంచి చీమలు వచ్చినట్లు జనం జగన్ నినాదాలు చేసుకుంటూ, అలుపు, సొలుపు లేకుండా వస్తున్నారు. జగన్‌కు మేమున్నామని ధైర్యం నింపుతున్నారు. జగన్ తమకోసమున్నాడని సంబరపడుతున్నారు. జగన్‌ను చూసిన ఆనందంలో పరవశించి పోతున్నారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టినా సరిపోవడం లేదు. ఎక్కడికక్కడ కాలి నడకన కూడా జనం వెళ్లి తమ నాయకుడిని చూడడం అనేది గతంలో కనిపించేది. ఇప్పుడు జగన్ కోసం జనం అలా వెళ్లడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఏడాది కాలంలోనే జగన్ కూటమి ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అయితే ఇక్కడొక విషయం చెప్పుకోవాలి. నిజానికి జగన్ కూటమి ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామనే అనుకున్నారు. అందుకే ఆయన ఏడాది కాలంగా ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు, ఆరోపణలు చేయకుండా వుంటున్నారు. వైసిపి నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తున్నా చూద్దాం? ఇంకా ఎన్ని నిర్భందాలు పెడతారో అని అనుకుంటూనే వున్నారు. కాని జగన్ బైటకు రాలేదు. జగన్ పిరికి వాడంటూ, ప్యాలెస్ చుట్టూ కంచెలు ఏర్పాటు చేసకున్నారంటూ తెలుగుదేశం, జనసేన నాయకులు పదే పదే విమర్శిస్తూ వుండేవారు. వాటిని జగన్ ఎప్పుడూ పట్టించుకోలేదు. దాంతో పదే పదే పరదాల చాటు నాయకుడు జగన్ అంటూ ఇటీవల ఎద్దేవా చేయడం మరీ విపరీతతం చేస్తూ వస్తున్నారు. జగన్‌ది పరదాల చాటు బతుకంటూ నిందించడం మొదలు పెట్టారు. ఒక్కసారిగా జగన్ బైటకు రావడంతో తెలుగుదేశం పార్టీ తట్టుకోలేకపోతోంది. తెలుగుదేశం శ్రేణులకు ముచ్చెమటలు పడుతున్నాయి. జగన్ పరామర్శలకు వస్తేనే ఇంత జనం వస్తే, ఇక ఆయన పాదయాత్ర చేయాలనుకుంటున్నారు. ఆ సమయంలో పరిస్దితి ఎలా వుంటుందో ఊహించుకుంటేనే కూటమి నాయకులకు తడిసిపోయేలా వుంది. ఇప్పుడే కూటమి పాలకులకు ఊహలకందని కలలు పట్టపగలే వచ్చేలా చేస్తున్నాడు. అనవసరంగా జగన్‌ను కెలికి తప్పు చేశామన్న భావన కలిగేలా చేశాడు. కూటమికి నాయకులకు నిద్రలేని రాత్రులు ఇప్పటి నుంచే మొదలైనట్లు కనిపిస్తోంది. ఏడాది పాలన తర్వాత కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుతున్న వ్యతిరేకత, జనాగ్రహానికి జగన్ అబిమానం తోడైంది. జగన్‌కు జనం బ్రహ్మరథం పడుతోంది. అయితే పాలకులెప్పుడూ తమకు వ్యతిరేక నినాదాలు వినలేరు. ప్రతిపక్షాలు ఎదుగుతుంటే చూడలేరు. ప్రతిపక్షాలను అణిచి వేయకుండా వుండలేరు. నిర్భంధాల నుంచి ఎన్ని పాఠాలు నేర్చుకున్నా పాలకులు మారరు. ప్రశాంతంగా ప్రతిపక్షాలను రాజకీయాలు చేసుకోనివ్వరు. ప్రతిపక్షాలు పాలకపక్షాల మీద పై చేయి సాధించడం తట్టుకోలేరు. రాజరికమైనా,ప్రజాస్వామ్యమైనా సరే ప్రశ్నను పాలకులు వినలేరు. ప్రశ్నించేవారిని చూసి సహించలేరు. రాజులు తమ సామంత రాజుల నుంచి నిరసన ఒప్పుకోరు. ప్రజాస్వామ్యంలో పాలక పక్షం ప్రతిపక్షం ఎదుగుతుంటే చూడలేరు. నిర్భంధం నుంచే ఏ పార్టీ అయినా సరే పాలక పక్షమౌతుంది. ఆ సంగతి తెలిసి కూడా నిర్భంధాలను విధించకుండా ఏ పాలకుడు వుండలేరు. ప్రపంచమంతా ఇదే అనుసరిస్తుంది. చరిత్రలో ఎన్ని సాక్ష్యాలున్నా పట్టించుకోరు. జనంలోకి జగన్ రావడాన్ని కూటమి ప్రభుత్వం సహించలేకపోతోంది. దాంతో ప్రజల నుంచి కూడా ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. గతాన్ని కూడా ఓసారి మననం చేసుకోవాలి. గత ప్రజాస్వామ్య స్పూర్తి ఈ మధ్య మరింత దెబ్బతింటోంది. జగన్ ప్రజల్లోకి వెళ్తున్నారు. అడుగడుగునా జగన్‌కు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. జగన్ చూడడం కోసం జనం ఎగబడుతున్నారు. అంటే ఎంతో నిర్భంధం వుంటే తప్ప ఇలాంటి పరిస్థితులు ప్రజాస్వామ్యంలో చూడలేం. జగన్ కాలు బైట పెడితే చాలు జనం తండోపతండాలుగా వేలల్లో వస్తున్నారు. జగన్ వస్తున్నాడని తెలిస్తే మూడురోజుల ముందు నుంచే ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. ఈ మధ్య జగన్ గుంటూరులోని ఓ గ్రామానికి వెళ్తుంటే అడుగుగడునా సుమారు 84 కిలోమీటర్ల పొడువునా జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇది కూటమి ప్రభుత్వానికి ఆశనిపాతంలా మారింది. నిన్న జగన్ చిత్తూరు జిల్లాలోని బంగారు పాలెంకు వెళ్లారు. అక్కడ జగన్ వెంట 500 మందికి మించకుండా వుండాలని ప్రభుత్వం షరతుపెట్టింది. వేలాది మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసింది. ప్రజలు కొండలు, గుట్టలు ఎక్కి మరీ వచ్చారు. గుంటూరు పర్యటనలో వేలాదిగా తరలిని జనం, ఇప్పుడు లక్షల్లోకి చేరుకుంటోంది. జనం ప్రభంజనం కనిపిస్తోంది. నిజం చెప్పాలంటే జగన్‌ను అలా వదిలేస్తే పోయేది. ప్రజలు ప్రతిపక్షంగా జగన్ తనపాత్ర పోషించేందుకు ప్రజల్లోకి వెళ్లొద్దని పాలకులు నిర్ణయం తీసుకొని నిర్భంధాల విధిస్తే పరిస్థితి ఇలాగే వుంటుంది. చివరికి ఇది ఆదిపత్య రాజకీయాలే కాదు, కక్షపూరిత రాజకీయాలకు దారి తీస్తుంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిదికాదు. పాలక, ప్రతిపక్షాల మధ్య రాజకీయ మాటల సంవాద సమరం వుండాలే కాని, నిర్భంధం వుండొద్దు. వుంటే రియాక్షన్ ఇలాగే వుటుంది. అక్కడ వుంది జగన్ మరి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999